# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com | ఎడిటర్: బైస దేవదాస్: సెల్: 9000065433 | E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 9-8-2023 | RNI No.52865/93-Postal No.HQ/SD/258/2021-2023 | సంపుటి:30 | సంచిక:6 | పేజీలు:6 | వెల: రూ.1/-


# ఓట్ల కోసం ఏ చెడ్డపని చేయను- మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 8:(నేటినిజం ప్రతినిధి): ఓట్ల కోసం నా జీవితంలో మందు పోయలేదు.. పైసలు పంచలేదు. వచ్చే ఎన్నికల్లోనూ మందు పోయించను.. పైసలు పంచను. మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తా.. లేకపోతే ఇంట్లో కూర్చుంటాను అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్‌లో బీసీ బంధు పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఓట్ల కోసం విపక్ష నేతలు వచ్చినప్పుడు ప్రజలు నిలదీయాలి. 50 ఏండ్లుగా చేయలేని వారు ఇప్పుడేం చేస్తారని నిలదీయాలి. ఓట్ల కోసం వచ్చినప్పుడు ప్రజలు చైతన్యం ప్రదర్శించాలి. పని చేసే ప్రభుత్వాలను ప్రజలు కాపాడుకోవాలి. ఓట్ల కోసం మందు పోయించి, పైసలు పంచేవారిని నమ్మొద్దు. ఓట్ల కోసం నా జీవితంలో మందు పోయలేదు.. పైసలు పంచలేదు. వచ్చే ఎన్నికల్లోనూ మందు పోయించను.. పైసలు పంచను. మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తా.. లేకపోతే ఇంట్లో కూర్చుంటాను. మందు పోయించి.. పైసలు పంచే చిల్లర రాజకీయం చేయను. ప్రజలందరికీ అండగా ఉండే బాధ్యత నాది. కేసీఆర్ సీఎంగా ఉన్నంత వరకు రాష్ట్రానికి డోకా లేదు. సెప్టెంబర్‌లో సిరిసిల్లలో మెడికల్ కాలేజీని సీఎం ప్రారంభిస్తారని కేటీఆర్ తెలిపారు.

### సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం..

సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగంగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. శతాబ్దాలుగా అత్యంత అట్టడుగున ఉన్నది దళితులు. దళితుల అభివృద్ధి కోసం రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నాం. బీసీ, ఎంబీసీల్లోని 14 కులవృత్తులు చేసుకునేవారికి రూ. లక్ష సాయం అందిస్తున్నాం. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెలలో 600 మంది లబ్ధిదారులకు రూ. లక్ష చొప్పున సాయం చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి నెల నియోజకవర్గానికి 300 మందికి రూ. లక్ష చొప్పున సాయం ఇస్తామన్నారు. జిల్లాలో దరఖాస్తు చేసుకున్న 10 వేల మందికి లక్ష సాయం తప్పకుండా అందించి తీరుతాం. దళితులు, బీసీలకు అందిస్తున్న మాదిరిగానే మైనార్టీలకు కూడా రూ. లక్ష ఆర్థిక సాయం త్వరలోనే అందజేస్తామని కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న సాయం తిరిగి కట్టాల్సిన అవసరం లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

కడుపులో ఉన్న బిడ్డ నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు..

బిడ్డ కడుపులో పడ్డ దగ్గర నుంచి మొదలుకుంటే.. వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. పేదల మీద కేసీఆర్‌కు ఉన్న ప్రేమ ఇతరులకు ఎవ్వరికీ లేదన్నారు. ప్రతి పథకం లబ్ధిదారులకు నేరుగా అందుతుంది. ఎవరూ అడక్కున్నా.. ప్రతిపక్షాలు డిమాండ్ చేయకున్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు కాపాడుకుంటారని సీఎం కేసీఆర్ చెప్పారు. భర్త చనిపోతే భార్య పేరు మీదికి ఆసరా పెన్షన్ వెంటనే మార్పు చేయాలి. గృహలక్ష్మి పథకం రూ. 3 లక్షలు ఆర్థిక సాయం అందిస్తాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## 29, 30 తేదీల్లో ఆ పాఠశాలలకు సెలవులు.. ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ విద్యాశాఖ

హైదరాబాద్, ఆగస్టు 8:ఈ నెల 29, 30 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహించేందుకు టీఎస్‌పీఎస్సీ ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షలకు కేటాయించిన పాఠశాలలకు 29, 30 తేదీల్లో సెలవులు ప్రకటిస్తూ పాఠశాల విద్యాశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ దేవసేన.. జిల్లా విద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

783 గ్రూప్-2 ఉద్యోగాలకు 5,51,943 మంది దరఖాస్తు చేస్తున్నారు. రెండు రోజుల్లో నాలుగు పేపర్లకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షకు వారం రోజుల ముందు వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లను అందుబాటులో ఉంచనున్నారు. గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై ఇప్పటికే జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో టీఎస్‌పీఎస్సీ అధికారులు పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. గ్రూప్-2 ఎగ్జామ్స్‌ను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటుంది టీఎస్‌పీఎస్సీ.

## నకిలీ మద్యం, అక్రమ రవాణాపై ఉక్కుపాదం : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 8: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ హయాంలోనే ఎక్సైజ్‌శాఖ ఆదాయం పెరిగిందని ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం హయత్‌నగర్‌లో ఎక్సైజ్‌శాఖ నూతన భవనం నిర్మాణానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం ఆదాయ వనరులను ఎట్లా దోచుకోవాలో చూశారే తప్పా వచ్చిన ఆదాయాన్ని ఈ ప్రాంతంలో ఎట్లా ఖర్చు పెట్టాలో మాత్రం పట్టించుకోలేదన్నారు.

హైదరాబాద్, ఆగస్టు 8:ఆదాయం వస్తున్న శాఖలను ఏనాడూ గౌరవప్రదమైన స్థానాల్లో గుర్తించిన పాపానపోలేదన్నారు.

పోలీస్ స్టేషన్లలో డొక్కు బండ్లు, కనీసం పెట్రోల్‌కు కూడా డబ్బులు ఇవ్వకుండా వచ్చిన వాళ్లతోనే అడుక్కునే దుస్థితికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు ఎక్సైజ్‌శాఖ ఆదాయం పాలకుల జేబుల్లోకి వెళ్లేదని, తెలంగాణ ఏర్పడ్డాక ఎక్సైజ్‌శాఖ వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందన్నారు. గత పాలకుల హయాంలో మద్యం బాటిళ్లను తయారు చేసుకునేవారని, ఎవరైనా అధికారులు వాటిని పట్టుకుంటే ఏసీబీ కేసుల్లో ఇరికించేవారని మండిపడ్డారు.

వారి గుప్పిట్లోనే అధికారం పెట్టుకుని వైన్స్ షాపులు, ఈ దందాలన్నీ జరిగేవని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వ సహకారంతో ఎక్సైజ్‌శాఖ పోలీసులు తుపాకులు లేకుండానే ఒడిషాలోని అభయారణ్యంలో గుట్టుచప్పుడు కాకుండా తయారు చేస్తున్న మద్యం తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించి వారిపై కేసులు పెట్టిన సత్తా మన పోలీసులకు ఉందన్నారు.

తెలంగాణ ఏర్పాటైతే మతకల్లోలాలు వస్తాయని, ధరలు పడిపోతాయని కొంతమంది దుష్ప్రచారం చేశారని, ఇప్పుడు లండన్, న్యూయార్క్, అమెరికా దేశాల్లోనే లేని భూముల ధరలు తెలంగాణలో ఎకరాకు రూ.100 కోట్లు పలికిందని వివరించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకెళ్తుందనడం మనకే గర్వకారణమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఇతర రాష్ట్రాల నుంచి మద్యం సరఫరా, నకిలీ మద్యం రవాణాపై సంబంధిత అధికారులు ఉక్కుపాదంతో అణచివేయాలని ఆదేశించారు.

ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చైర్‌పర్సన్ అనితారెడ్డి, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, కర్మాన్‌ఘాట్ ఆంజనేయ స్వామి టెంపుల్ చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ యాదవ్, మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, ఎక్సైజ్‌శాఖ కమిషనర్ ముషారఫ్, అధికారులు డేవిడ్ రవికాంత్, హన్మంతరావు, చంద్రయ్య, టి.రవీందర్‌రావు, అరుణ్‌కుమార్, సత్యనారాయణ, విజయభాస్కర్ గౌడ్, హయత్‌నగర్ ఎక్సైజ్‌శాఖ ఇన్‌స్పెక్టర్ టి.లక్ష్మణ్ గౌడ్, ఎస్ఐ సరళ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాను వణికిస్తున్న భీకర తుఫాను.. వేల విమానాలు రద్దు

న్యూఢిల్లీ, ఆగస్టు 8: అమెరికా ను భీకర తుపాను అతలాకుతలం చేసేస్తోంది. భీకర గాలులు, ఉరుములతో కూడిన వర్షం, వడగళ్లతో అగ్రరాజ్యం వణికిపోతోంది. ముఖ్యంగా ఈ తుపాను ధాటికి ఉత్తర అమెరికా అతలాకుతలమైంది. ఈ తుపాను తీవ్రతతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా వేలాది విమానాలు రద్దయ్యాయి. పలు రాష్ట్రాల్లో పవర్ కట్ అయ్యింది. దీంతో లక్షల మంది ప్రజలు చీకట్లోనే మగ్గుతున్నారు.

తుపాను కారణంగా వాషింగ్టన్ డీసీ లో అన్ని కార్యాలయాలను ముందుగానే మూసివేశారు. టేనస్సీ నుంచి న్యూయార్క్ (ఔవలిఎనీటీఐ) వరకు దాదాపు 10 రాష్ట్రాలు సుడిగాలుల్లో చిక్కుకున్నాయి. సుమారు 29.5 మిలియన్లకు పైగా ప్రజలు ఈ తుపానుకు ప్రభావితులైనట్లు వెదర్ సర్వీస్ తెలిపింది. మరోవైపు ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా వేలాది విమాన సర్వీసులు రద్దయ్యాయి (ఈశ్రీతిణష్ట్రబిబ అజీనిఇవశ్రీశ్రీవట). న్యూయార్క్, వాషింగ్టన్, ఫిలడెల్ఫియా, అట్లాంటా విమానాశ్రయాల్లో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఫ్లైట్ ట్రాకింగ్ సర్వీస్ ఫ్లైట్ అవేర్ ప్రకారం.. సోమవారం రాత్రి నాటికి 2,600 కంటే ఎక్కువ యూఎస్ విమానాలు రద్దయ్యాయి. అలాగే 7,900 విమానాలు ఆలస్యంగా నడిచాయి. మరోవైపు మేరీల్యాండ్, వర్జీనియా సహా దక్షిణ, మధ్య అట్లాంటిక్ రాష్ట్రాల్లో దాదాపు 11 లక్షల ఇళ్లు, వ్యాపార సముదాయాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తుపాను కారణంగా ప్రజలు అల్లాడిపోతున్నారు.

### నేటి కందం - నేటికి అందం

కం॥ తెగ బేధములన్నింటిని
తెగ టూర్చుచు - జాతి వెల్ల తీరుగ నుంచన్
ఘనవాసను కోపములో - జరు
వగ వేలయు నుప్రజలు - "ఆదివాసీ దినమున్"!!

(ఆగష్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం...)



-రాధశ్రీ
సెల్:9494481210

## ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణం పేదలకుతీరని లోటు



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 8:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ లింగంపల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో యుద్ధనౌక గద్దర్ గారికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది ఆయన మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది ఆయన వ్రాసే పాట మాట్లాడే మాట ఒక విప్లవ స్ఫూర్తిదాయకం అని అన్నారు ఈ సందర్భంగా చిర్ర.వేణు మాట్లాడు తూ ఒక ఉద్యమ నాయకుణ్ణి కోల్పోవ డం చాలా బాధాకరం గద్దర్ గారు బల్య దశ నుండి తుది శ్వాస వరకు కష్టజీవుల తరపున కాళ్లకు గజ్జలు కట్టి గొంతు ఎత్తి ఆలాపించిన ప్రముఖ ప్రజా గాయకుడు రచయిత ,కవి, గుమ్మడి విఠల్ రావు గద్దర్ మరణం సామాజిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటు , కోట్లాది ప్రజలు తన గానంతో చైతన్య పరచిన గొప్ప నాయకుడుని కోల్పోవడం చాలా బాధాకరం , కార్య క్రమంలో. యూత్ నాయ కులు.. దేవరాజు బాబు.ప్రవీణ్.కైలాస్. శ్రీనివాస్. ప్రవీణ్.రాజు. మధు. సంపత్.వెంకన్న.హరీష్. తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీలకు రూ. లక్ష ఆర్థిక సాయం.. 16 నుంచి చెక్కుల పంపిణీ : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగష్టు 8:మైనార్టీల సంక్షేమంలో భాగంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థిక సాయం కార్యక్రమాన్ని అమలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. మొదటి దశలో భాగంగా ఎంపిక చేసిన 10 వేల మంది లబ్ధిదారులకు ఈనెల 16 నుండి లక్ష రూపాయల చెక్కుల పంపిణీ ప్రారంభించాలని ఆదేశించారు.

అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు మైనార్టీల సమస్యలపై చర్చించేందుకు సచివాలయంలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు హరీశ్ రావు, మహమూద్ అలీ, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, సీఎస్ శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, మైనారిటీ సెక్రెటరీ ఉమర్ జలీల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మైనారిటీలకు లక్ష ఆర్థిక సాయం, ఓవర్ సీస్ స్కాలర్ షిప్స్, స్మశాన వాటికలకు స్థలాల కేటాయింపు, గౌరవ వేతనం పొందే ఇమామ్, మౌజం సంఖ్య పెంపు, క్రిస్టియన్ స్మశాన వాటికలు, ఆర్టీఎఫ్, ఎంటీఎఫ్ తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఇతర వర్గాలతో సమానంగా మైనారిటీ వర్గాల సంక్షేమంతోపాటు అన్ని వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఎంతో శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు.

స్మశాన వాటికలకు 125 ఎకరాల కేటాయింపు, గౌరవ వేతనం పొందే ఇమామ్‌లు-మౌజమ్‌ల సంఖ్య పెంపు వంటి రెండు హామీలను ఇప్పటికే ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు, ఇప్పటికే కేటాయించిన రూ. 270 కోట్లకు అదనంగా, మరో రూ. 130 కోట్లు కేటాయించి మొత్తం రూ. 400 కోట్లు ఈ కార్యక్రమం అమలుకు కేటాయించాలని ఆర్థిక శాఖను మంత్రి ఆదేశించారు.

ప్రతి నియోజకవర్గంలో జనాభా దామాషా ప్రకారం రూ. లక్ష ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగాలని హరీశ్‌రావు చెప్పారు. మైనారిటీల జనాభా ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలపై మరింత దృష్టి సారించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. బీసీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమంపై అధికారులతో సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు.

రాష్ట్రంలో శ్మశాన వాటికలు, ఈద్గాల భూముల కోసం వచ్చిన మొత్తం వినతులను క్రోడీకరించాలని, ఈ దిశగా పనులు వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఒవైసీ పహాడీ షరీఫ్ దర్గా ర్యాంప్ పనులు, దర్గా బర్హానా షా అద్దెల సవరణ, క్రిస్టియన్ స్మశాన వాటికలు, ఆర్టీఎఫ్, ఎంటీఎఫ్, గ్రాంట్ ఇన్ ఎయిడ్, ఇతర పనులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి పనులు త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని అధికారులను కోరారు. షాదీ ముబారక్‌కు సంబంధించి, ప్రక్రియను వేగవంతం చేసి, లబ్ధిదారులకు వెంటనే ఉపశమన సొమ్ము అందేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## అన్ని వర్గాలను ఆదుకోవడం కోసమే సంక్షేమ పథకాలు : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, ఆగష్టు 8:రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పథకాలను ప్రవేశపెట్టి ఆదుకుంటుందని రాష్ట్ర యువజన క్రీడలశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఫోటోగ్రఫి వ్యవస్థాపకుడు లూయిస్ జ్యాక్విన్ మాంజ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలో నిర్వహించిన మహాసభలో మంత్రి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కలిసి పని చేసిన ఫోటోగ్రాఫర్లను ఆదుకోవడం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వారికి గుర్తింపు కార్డు అందిస్తామని చెప్పారు.



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఫోటోగ్రాఫర్లకు భవనలకు స్థలం కేటాయిండంతో పాటు భవన నిర్మాణం చేసి ఆదుకున్నట్లు వివరించారు. ఎస్సీలకు దళితబంధు, బీసీలకు బీసీ బంధు, మైనార్టీలకు కార్పొరేషన్ ద్వారా ఆదుకుంటున్నట్లు చెప్పారు. అర్హులైన ఫోటోగ్రాఫర్లు వారి వారి సామాజిక వర్గాలలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కాలే యాదయ్య, జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ (అఓ ఐఅఖీ ) దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా నాయకుడు క్యామ మల్లేష్, శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్, వెంకటేశ్ గౌడ్, ఫోటోగ్రాఫర్ల రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్, వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శివలింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా దళిత బంధు లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలి : మంత్రి తలసాని



హైదరాబాద్, ఆగష్టు 8: ఒక్కో నియోజకవర్గ పరిధిలో 1500 మంది లబ్ధిదారులకు దళిత బంధు ఆర్థిక సహాయం అందించేందుకు సమగ్ర విచారణ జరిపి అర్హులను ఎంపిక చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో హోంమంత్రి మహమూద్ అలీ తో కలిసి 2 వ విడత దళిత బంధు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ..సమగ్ర విచారణ జరిపివారం రోజుల్లో దరఖాస్తులను అధికారులకు అందజేయాలన్నారు. లబ్ధిదారులు కోరుకున్న యూనిట్లనే అందజేయాలి. మొదటి విడతలో ఇచ్చిన యూనిట్ లపై కూడా పర్యవేక్షణ తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు, డిప్యూటీ మేయర్, జిల్లా కలెక్టర్, అధికారులుపాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం: మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 8:ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ తోడ్పాటుతో రాష్ట్రంలోని పురాతన దేవాలయాలను పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. మెరుగైన సౌకర్యాలు, ఆన్‌లైన్ సేవలు కల్పించడంతో ఆలయాలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. హైదరాబాద్ బల్కంపేట ఎల్లమ్మవారి ఆలయంలో భక్తుల సదుపాయం కోసం చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. పర్వదినాలలో అన్ని పుణ్యక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయన్నారు. అదేవిధంగా ఆలయాల అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికను ప్రభుత్వం దశ లవారీగా అమలు చేస్తున్నదని చెప్పారు. ఆధ్యాత్మిక, ఆహ్లాదకరంగా ఉండేలా భక్తులకు అన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేస్తోందని వెల్లడించారు.

దాతల సహకారంతో రూ.8 లక్షల వ్యయంతో ఎల్లమ్మ అమ్మవారి ఆలయ రాజగోపుర ద్వారానికి గల రాగి తొడుగులపై బంగారు పాలిష్ చేయించారు. అదేవిధంగా రూ. 3 లక్షల వ్యయంతో టేకుతో చేయించిన శ్రీ పోచమ్మ ఆలయ ద్వారాలకు రాగి రేకులతో కూడిన బంగారు పాలిష్, రూ. 2.75 లక్షల వ్యయంతో టికెట్ వెండింగ్ మెషిన్, రెండు 5 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మినరల్ వాటర్ ప్లాంట్లను మంత్రులు ప్రారంభించారు.

## సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ఇండియా కూటమి పక్షాలకు లేదు

### -నిన్న రాజ్యసభలో సెమీ ఫైనల్స్‌లో ఇండియా కూటమి పరాజయం
### -విపక్ష కూటమి ఇండియా పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: విపక్ష కూటమి ఇండియా పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఇండియా కూటమిపై మోదీ విరుచుకుపడ్డారు. ఇండియానుంచి కుటుంబ పాలనకు, అవినీతికి, అవకాశవాద రాజకీయాలకు ముక్తి లభించాలన్నారు. నిన్న రాజ్యసభలో ప్రతిపక్ష పార్టీల కూటమికి సెమీ ఫైనల్స్ అని.. సెమీస్‌లోనే ఇండియా కూటమి ఓడిపోయిందన్నారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ఇండియా కూటమి పక్షాలకు లేదని మోదీ అన్నారు. సామాజిక న్యాయానికి ఇండియా కూటమి పార్టీల వల్లే నష్టం జరిగిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన సెమీ ఫైనల్స్‌లో ఇండియా కూటమి పరాజయం పాలైందని మోదీ అన్నారు. 2024 ఓటింగ్‌కు ముందు సెమీఫైనల్ అని కొందరు అహంకారంతో అన్నారన్నారు. సెమీఫైనల్‌లో విజయం సాధించినందుకు ఎన్డీఏ ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్ట్ 9 నుంచి బీజేపీ మరో క్విట్ ఇండియా నినాదం ప్రారంభమవుతుందన్నారు. ఆగస్టు 14న విభజన దినాన్ని జరుపుకుందామని మోదీ అన్నారు. స్వాతంత్ర్య అమృత్ మహోత్సవ్ కార్యక్రమం పూర్తికాగానే ప్రతి గ్రామం నుంచి అమృత కలశ యాత్ర ప్రారంభమవుతుందన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే ప్రణాళిక ఇందులో ఉందన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి, ఆ ఇంటి పెద్దకు ఈ ప్రణాళికను ఇవ్వాలన్నారు. ప్రతి గ్రా

## తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలపై హైకోర్టులో పిల్

హైదరాబాద్ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలంగాణ రాష్ట్రం లో విద్యార్థుల ఆత్మహత్యల పై హైకోర్టు లో పిల్ దాఖలైంది. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం టెన్త్, ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని న్యాయవాది శంకర్ ఈ పిల్ దాఖలు చేశారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ప్రతి ఎగ్జామ్ హాల్ టికెట్స్‌పై హెల్ప్ లైన్ సెంటర్ నెంబర్ ఇవ్వాలని న్యాయవాది పిల్‌లో పేర్కొన్నారు. 10వ తరగతి టెస్ట్ బుక్‌లో ఒక సిలబస్ పెట్టాలని, ఆత్మహత్య చేసుకున్న కుటుంబ పరిస్థితులు తెలిసేలా వాళ్లకు అవగాహన రావాలని పిటిషనర్ తరపు న్యాయవాది ప్రవీణ్ కుమార్ న్యాయస్థానాన్ని కోరారు. గతంలో ప్రభుత్వం రోషిని అనే కార్యక్రమం పెట్టినా ఎలాంటి ఉపయోగం లేదని ఆయన అన్నారు. పిల్‌పై విచారించిన హైకోర్టు ప్రతి వాదులకు నోటీసులు జారీ చేసింది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రధాన కార్యదర్శి, స్కూల్ సెకండరీ బోర్డు కమిషనర్, ఇంటర్ బోర్డు కమిషనర్‌కు నోటీసులు జారీ చేసింది. 15 ఏళ్ల నుంచి ఎంత మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారో పూర్తి వివరాలు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశిస్తూ.. తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది.

## ఆర్టీసీ ఉద్యోగులు మెరుగైన సేవలు అందించాలి : స్పీకర్ పోచారం

కామారెడ్డి, ఆగష్టు 8: (నేటినిజం ప్రతినిధి): ఆర్టీసీని( ని ప్రభుత్వంలో విలీనం చేయడం చారిత్రక నిర్ణయం. 43,000 మంది కార్మికులకు ఇదో శుభవార్త. వారి 50 సంవత్సరాల కల నెరవేరింది. మీరు ఇప్పుడు కార్మికులు కాదు, ప్రభుత్వ ఉద్యోగులు అని శాసన సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆర్టీసీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసినందుకు గాను బాన్సువాడ ఉద్యోగులు, సిబ్బంది స్పీకర్ నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ..క్యాబినెట్ నిర్ణయం తదుపరి అసెంబ్లీలో బిల్లు పాస్ అయింది. త్వరలోనే ఇది చట్టంగా మారుతుందన్నారు. సంస్థ ఉద్యోగులు ప్రయాణికులకు మెరుగైన సేవలను, ప్రభుత్వానికి, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని సూచించారు. సీఎం కేసీఆర్ పరిపాలన దేశానికే ఆదర్శంగా ఉన్నది. ఎంతోమంది ముఖ్యమంత్రులను చూశాను. కానీ, సరైన నిర్ణయాలు తీసుకోవడంలో కేసీఆర్‌ను మించిన వారు ఎవరూ లేరని ప్రశంసించారు. ప్రతిపక్షాలకు ముఖ్యమంత్రి పదవి కోసం తన్నుకోవడమే సరిపోతుంది.




# అడవి రాజులు అంతరిస్తున్నాయా?.!

(10 ఆగష్టు "ప్రపంచ సింహాల దినం" సందర్భంగా)

"అడవులకే రాజు (కింగ్ ఆఫ్ ఫారెస్ట్)" రాజఠీవి కలిగిన సింహం. అందానికి అవి దర్పణాలు. వన్యప్రాణులకే అవి రారాజులు. గంభీరమైన నడక, ఐదు మైళ్ల మేరకు వినిపించే సింహ సమూహాల గర్జనలు వాటికి మాత్రమే సొంతం. మాంసాహార జీవుల్లో పెద్ద పిల్లి జాతికి చెందిన సింహాన్ని 'పాంథెరో లియో' శాస్త్రీయ నామంతో పిలుస్తాం. సింహాలు వయసుతో నిమిత్తం లేకుండా అత్యంత జనాకర్షణ కలిగి భారీ ఆకర్షణీయ శరీర సౌష్టవంతో సమూహాలుగా మనుగడ కొనసాగిస్తూ, గడ్డి పెరిగే మైదాన ప్రాంతాల్లో నివసిస్తాయి. ఆడ సింహాలు తమ సంతానాన్ని పోషించే బాధ్యతను తీసుకుంటాయి. ప్రపంచవ్యాప్తంగా శతాబ్దం క్రితం లక్షల్లో ఉన్న సింహాల జనాభా నేడు యాభై వేల వరకు తగ్గడం సోచనీయం. ప్రాణ భయంతో సింహాలను వేటాడి చంపడం, వ్యాపార రీత్యా వల పన్ని పట్టుకోవడం, వాటి సహజసిద్ధ ఆవాసాలైన అడవులను నరికివేయడం, వాతావరణ ప్రతికూల మార్పులు, వాటికి సరైన ఆహారం దొరక్క పోవడం లాంటి మానవ ప్రమేయ కారణాలతో సింహ జాతి జనాభా క్రమంగా తగ్గుతూ రానున్న ఏండ్లలో అంతరించే అంచుకు చేరవచ్చని జంతు అభిమానులు, పర్యావరణ ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు.

### ప్రపంచ సింహాల దినం–2023:

సింహాలు, వన్య ప్రాణులను కాపాడాలనే యజ్ఞాన్ని జీవిత లక్ష్యంగా నిర్ణయించుకున్న డెరెక్, బెవెర్లీ జోబర్ట్ దంపతుల చొరవతో 2013 నుంచి ప్రతి ఏట 10 ఆగష్టున విశ్వ దేశాలు 'ప్రపంచ సింహాల దినం(వరల్డ్ లయన్ డే)' పాటించుట ఆనవాయితీగా మారింది. ఒకప్పుడు పలు దేశాల్లో కనిపించిన సింహాలు నేడు ఇండియా, దక్షిణ సబ్–సహారా ఆఫ్రికా ప్రాంతాల్లో మాత్రమే అధికంగా కనిపిస్తున్నాయి. సింహాల జనాభాను పెంచడానికి, వాటి ఆవాసాలను సురక్షితం చేయడానికి, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడానికి ప్రపంచ సింహాల దినం దోహదపడుతున్నది. మగ సింహాల శరీర బరువు 170 – 230 కేజీలు, ఆడ సింహాలు 180 కేజీల వరకు బరువు ఉంటాయి. ఇవి సమూహాలుగా సంచరిస్తూ తమ ఆహారం కోసం సులభంగా, ఐక్యంగా చేజిక్కించుకోవడానికి వేటలను కొనసాగిస్తాయి. నీటి నిల్వలు కలిగిన ప్రాంతాలకు ఇతర జంతువులు రావడంతో సింహాలు కూడా ఈ పరిసరాల్లోనే జీవనం కొనసాగిస్తాయి. ఎడారి ప్రాంతాల్లో కూడా నివసించగల సింహాలు తమ దాహం తీర్చుకోవడానికి కొన్ని రకాలైన మొక్కలను లేదా తమ ఆహారం మీద మాత్రమే ఆధారపడి కూడా జీవిస్తూ ఉండగలవు. ఆహారం కోసం జింకలు, జీబ్రాలు, లేళ్లు, అడవి పందులు, కుందేళ్ల వంటి జంతువులను వేటాడుతూ ఒకేసారి 40 కేజీల వరకు మాంసాన్ని (తమ బరువులో 4వ వంతు) తినగలుగుతాయి. రాత్రుల్లో కూడా చూడగలిగే సామర్థ్యం ఉండడంతో ఆడ సింహాలు మాత్రమే అధికంగా తమ ఆహారం కోసం రాత్రుల్లో ఉత్తమ నైపుణ్యంతో గంటకు 50 మైళ్ల వేగంతో పరుగుతీస్తూ, 36 అడుగుల వరకు ఎగురుతూ సమర్థవంతంగా వేటను కొనసాగించగలుగుతాయి. ఏడాదిలో ఒకసారి 1 – 6 పిల్లల్ని కనగలిగే ఆడ సింహాలు 108 రోజుల పాటు గర్భధారణ సమయం తీసుకుంటాయి.

### సింహాల ప్రత్యేకతలు:

బలం, ధైర్యం, న్యాయం, అధికారం, అభిమానం, వివేకం, ఆధిపత్యం, ఉగ్రత, నాయకత్వం, స్వీయ విశ్వాసం, అహంకారం, గౌరవం వంటి విలువలు సింహాలకు ప్రత్యేకం. సింహం కన్న పులి వేగంగా, తెలివిగా, ప్రమాదకరంగా జీవనం కొనసాగించినా అడవికి రాజుగా సింహమే పిలువబడుతున్నది. సింహాలు సమూహాలుగా నివసిస్తూ, వాటిలో ఒకటి నాయకుడిగా వ్యవహరిస్తూ, తమ భూభాగాన్ని రక్షించుకోవడానికి తమ ప్రాణాలను సహితం లెక్కచేయకుండా మొండిగా పోరాడుతాయి. ఆహారం కోసం కాకపోయినా తమ భూభాగాన్ని ఆక్రమించే ప్రయత్నం చేసినా కూడా సింహాలు సహించవు. ఇదే తెగువను పులులు ప్రదర్శించని కారణంగా సింహాలను చూసి భయపడి దూరం పోతాయి. తమ కన్న అధిక భారం కలిగిన భారీ జంతువులైన ఏనుగులు, జిరాఫీలు, అడవి దున్నలు, మొసళ్లను సహితం సమూహంగా, సమైక్యంగా వేటాడి చంపగలవు. పెద్ద జూలు, నిర్ణయత్వం, రాజసం, సింహ గర్జన, సామూహిక జీవనమే ప్రధానంగా సింహాలు ప్రత్యేకతను సొంతం చేసుకుంటున్నాయి. పొట్టి కాళ్లు, పదునైన గోళ్లు, పొడవైన శరీరం, పెద్ద తల, పసుపు గోధుమ రంగు బొచ్చు, మెడ భుజాలపై మందమైన జుట్టు కలిగిన సింహాలు మాంసాహార జంతువులుగా ప్రత్యేకతను నిలుపుకుంటున్నాయి.

### సింహాలకు కేంద్రంగా భారతం:

సింహ జాతిలో 7 ఉపజాతులు ఉన్నాయి. కటంగా, కాంగో, ట్రాన్స్‌వాల్, బార్బరీ, న్యూబియన్, ఏసియాటిక్, వెస్ట్ ఆఫ్రికన్ అనబడే 7 ఉపజాతి సింహాలను గుర్తించారు. 2015 – 2022 మధ్య ఇండియాలో 674 వరకు ఏసియాటిక్ సింహాలు ఉన్నట్లు అంచనా. ప్రపంచంలోనే ఏసియాటిక్ సింహాలు కలిగిన ఏకైక ప్రదేశంగా గుజరాత్‌లోని 'ఘిర్ నేషనల్ ఫారెస్ట్'కు పేరుంది. ఘిర్ ఫారెస్ట్‌లో 2010 వరకు 411 సింహాలు ఉండగా, 2015 వరకు వాటి సంఖ్య 523 వరకు పెరగడం హర్షదాయకం. ఈ పరిస్థితిని గమనించిన కేంద్ర ప్రభుత్వం 'ప్రాజెక్ట్ లయన్' పథకాన్ని ప్రవేశపెడుతూ సింహాల పరిరక్షణకు ప్రయత్నాలు ప్రారంభించడం ముదావహం. 'లయన్‌ఏ2047 : ఏ విజన్ ఫర్ అమృత్‌కాల్' నివేదిక ఆధారంగా గుజరాత్‌లో 'ఘిర్ నేషనల్ పార్క్'తో పాటు 'బర్డా వన్యప్రాణి అభయారణ్యాన్ని' ఏర్పాటు చేసింది. ఘిర్ నేషనల్ పార్క్, ఘిర్ అభయారణ్యాల్లో నివసిస్తున్న ఏసియాటిక్ సింహాల్లో గత 2 – 3 సంవత్సరాల్లో మానవ ప్రమేయంతో పాటు వైరస్ వ్యాధులతో 240 వరకు (36 శాతం) సింహాలు చనిపోయి ఉంటాయనే ప్రమాదకర వార్త బయట పడడం విచారకరం. చెట్లను కూడా ఎక్కగలిగే సింహాల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారుతున్నది.

ప్రపంచ సింహాల దినం వేదికగా సింహాల మనుగడ పట్ల సాధారణ ప్రజలకు లోతైన అవగాహన కల్పిస్తూ, వాటి ఆవాసాలను పరిరక్షి స్తూ, అడవులను రక్షించుకుంటూ, అభయార ణ్యాలను నెలకొల్పుతూ అడవి రాజులకు గొడుగులు పట్టాలి. సింహ రాజుల జనాభా పెరుగుదల యజ్ఞంలో మనందరం పాలుపంచుకోవాలి.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు అసెంబ్లీ స్థానాల్లో బీసీలకు అవకాశం

## –మంత్రి పువ్వాడను జాతీయ బీసీ సంక్షేమ సంఘం వినతి



ఖమ్మం ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బి సి సంఘ నాయకులు కలిసారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు అసెంబ్లీ ఒక పార్లమెంట్ స్థానం జనరల్ ఉండగా కనీసం ఉమ్మడి జిల్లా లో బీసీలకు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వోదేవల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు జిల్లాలో కనీస ప్రాధాన్యత లేకపోవడం దురదృష్టకరమని ఈసారి ఏ రాజకీయ పార్టీ అయితే ఎక్కువ సీట్లు బీసీల కేటాయిస్తుందో వారి వెంట బీసీలు నడుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సుగుణ , జిల్లా కార్యదర్శి గుడిదా రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు సత్తుపల్లి మండల అధ్యక్షులు పామర్తి నాగేశ్వరరావు పంతంగి వెంకటేశ్వరరావు, సత్తెనపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# దేశంలోని 57 స్థావరాలలో పనిచేస్తున్న 36 ఎఫ్‌టిఓలు

న్యూఢిల్లీ, ఆగష్టు 8:ప్రస్తుతం దేశంలో 36 ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్లు (ఎఫ్ టిఓలు) 57 బేస్‌లలో పనిచేస్తున్నాయి. ఇవి క్యాడెట్‌లకు ఫ్లయింగ్ శిక్షణను అందిస్తున్నాయి. 2022 సంవత్సరంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఏ) పరిశ్రమ అవసరాలను తీర్చడానికి రికార్డు స్థాయిలో 1165 కమర్షియల్ పైలట్ లైసెన్స్‌లను (సిపిఎల్‌లు) జారీ చేసింది.

పైలట్ శిక్షణ పాఠశాలలను పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు క్రింది విధంగా ఉన్నాయి:–

2020లో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సరళీకృత ఎఫ్‌టిఓ మార్గదర్శకాలను ఆమోదించింది. ఇందులో విమానాశ్రయ రాయల్టీ (ఏఏఐకి ఎఫ్‌టిఓల ద్వారా ఆదాయ వాటా చెల్లింపు) భావన రద్దు చేయబడింది మరియు భూమి అద్దెలు గణనీయంగా హేతుబద్ధీకరించబడ్డాయి.

2021లో పోటీ బిడ్డింగ్ ప్రక్రియ తర్వాత ఏఏఐ బెలగావి (కర్ణాటక), జలగావ్ (మహారాష్ట్ర), కలబురగి (కర్ణాటక), ఖజురహో (మధ్యప్రదేశ్) మరియు లిలాబరీ (అస్సాం)లోని ఐదు విమానాశ్రయాలలో తొమ్మిది ఎఫ్‌టిఓ స్లాట్‌లను అందజేసింది. ప్రస్తుతం, వీటిలో ఆరు ఎఫ్‌టిఓ స్లాట్‌లు పనిచేస్తున్నాయి: అవి–జల్గావ్, లిలాబరీ, ఖజురహో, బెలగావిలో ఒక్కొక్కటి మరియు కలబురగిలో రెండు.

జూన్ 2022లో పోటీ బిడ్డింగ్ ప్రక్రియ తర్వాత భావ్‌నగర్ (గుజరాత్), హుబ్బల్లి (కర్ణాటక), కడప (ఆంధ్రప్రదేశ్), కిషన్‌గఢ్ (రాజస్థాన్) మరియు సేలం (తమిళనాడు) అనే ఐదు విమానాశ్రయాలలో ఏఏఐ ద్వారా మరో ఆరు ఎఫ్‌టిఓ స్లాట్‌లు లభించాయి. ప్రస్తుతం, సేలం (తమిళనాడు)లో ఒక ఎఫ్‌టిఓ స్లాట్ పనిచేస్తోంది.

ఎఫ్‌టిఓల వద్ద విమాన కార్యకలాపాలకు అధికారం ఇచ్చే హక్కుతో ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌లకు అధికారం కల్పించేందుకు డిజిసిఏ తన నిబంధనలను సవరించింది. ఇది ప్రతి ఎఫ్‌టిఓ వద్ద ఎగిరే గంటలు మరియు విమాన వినియోగాన్ని పెంచడానికి మరియు సిపిఎల్ అవసరాలను వేగంగా పూర్తి చేయడానికి సహాయపడుతుంది.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జనరల్ (డాక్టర్) వి.కె. సింగ్ (రిటైర్డ్) ఈరోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# ప్రయాణీకులకు సౌలభ్యాన్ని పెంచేందుకు పలు చర్యలు

న్యూఢిల్లీ, ఆగష్టు 8:ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్లలో భారతదేశం ఒకటి. ఇప్పటికే మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా ఉంది. ప్రస్తుతం దేశంలో 30 అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్నాయి. 2022–23 సంవత్సరానికి అంతర్జాతీయ విమానాశ్రయాల సగటు నెలవారీ ఫుట్‌ఫాల్ మరియు వార్షిక ప్రయాణీకుల నిర్వహణ సామర్థ్యం అనుబంధంలో ఉన్నాయి.

ఇప్పటికే ఉన్న టెర్మినల్స్‌లో మౌలిక సదుపాయాల మార్పుల ద్వారా సామర్థ్య పెంపుదల, సామాను తనిఖీ కోసం అదనపు ఎక్స్–రే యంత్రాల ఏర్పాటు మరియు కమీషన్, సిఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్) ద్వారా అదనపు సిబ్బందిని మోహరించడం, ఎయిర్‌లైన్స్ మరియు ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లు, స్లాట్ కేటాయింపుల నిర్వహణ, విమానాల గుంపులను నివారించడానికి ఎయిర్‌లైన్స్‌తో సమన్వయం వంటి చర్యల ద్వారా ప్రయాణీకులకు ప్రయాణ సౌలభ్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. వీటితో పాటు విమానాశ్రయాలలో ప్రయాణీకులకు ఇబ్బందులు మరియు అవాంతరాలు లేని ప్రయాణ అనుభవాన్ని అందించడానికి బయోమెట్రిక్ ఆధారిత ప్రయాణం కోసం ప్రభుత్వం డిజి యాత్రను ప్రారంభించింది. తొలి దశలో ఢిల్లీ, బెంగళూరు, వారణాసి, కోల్‌కతా, పూణె, విజయవాడ, హైదరాబాద్ విమానాశ్రయాల్లో డిజి యాత్రను ప్రారంభించారు.

విమానాశ్రయాలలో మౌలిక సదుపాయాలు/సౌకర్యాల అప్‌గ్రేడేషన్ అనేది ఆపరేషనల్ అవసరాలు, ట్రాఫిక్, డిమాండ్, వాణిజ్య సాధ్యత మొదలైన వాటిపై ఆధారపడి ఏఏఐ లేదా సంబంధిత ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లచే నిర్వహించబడే ఒక నిరంతర ప్రక్రియ. అంతేకాకుండా పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ప్రాంతీయ కనెక్టివిటీ పథకాన్ని (ఆర్‌సిఎన్) ప్రారంభించింది. ప్రాంతీయ విమాన కనెక్టివిటీని ఉత్తేజపరిచేందుకు మరియు సామాన్యులకు విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు 21.10.2016న ఉడాన్ (ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్) పథకాన్ని ప్రారంభించింది. అంతేకాకుండా ఏఏఐ మరియు ఇతర పిపిపి ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్‌లు 2019 –24లో ఏఏఐ ద్వారా దాదాపు రూ. 25,000 కోట్లతో సహా మొత్తం రూ. 98,000 కోట్లకు పైగా మొత్తాన్ని ప్రయాణీకుల పెరుగుదల మరియు విమాన ప్రయాణాన్ని సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు కస్టమర్ ఫ్రెండ్లీగా చేయడానికి బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధి/అప్‌గ్రేడేషన్/ఆధునీకరణ మరియు గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయడం కోసం కాపెక్స్ ప్లాన్‌ను ప్రారంభించారు.

# కార్యకలాపాలలో సుస్థిరతను నిర్ధారించడానికి సిపిఎస్ఇల ద్వారా పెద్ద ఎత్తున వైవిధ్యతను ప్రోత్సహిస్తున్న బొగ్గు మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఆగష్టు 8: భారతదేశ బొగ్గు రంగ భవిష్యత్తుకు సిద్ధం చేసేందుకు బొగ్గు మంత్రిత్వ శాఖ సానుకూల రీతిలో సిపిఎస్ఇలలో పెద్ద ఎత్తున వైవిధ్యతను ప్రోత్సహిస్తోంది. ఇందుకు అనుగుణంగా, ఎన్ఎల్‌సిఐఎల్ రెండు థర్మల్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఒక కేంద్రాన్ని కాన్పూర్ సమీపంలోని ఘటంపూర్‌లో ఏర్పాటు చేస్తోంది. ఇది రూ. 19,406 వ్యయంతో 3 ఠీ 660 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయనుంది. ఎన్ఎల్‌సిఐఎల్, ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఉమ్మడి వెంచర్ అయిన ప్రాజెక్టు 1478.28 మెగావాట్లను ఉత్తర్ ప్రదేశ్‌కు, 492.72 మెగావాట్లను అస్సాం రాష్ట్రానికి సరఫరా చేస్తుంది. ప్రాజెక్టు అమలు దశలోకి వచ్చింది, ఈ కేంద్రం తొలి దశ ఈ ఏడాది చివరి నాటికి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుందని అంచనా వేస్తున్నారు.

ఇందుకు అదనంగా, ఒడిషాలోని తాలాబిరాలో 3ఠీ 800 మెగావాట్ల పిథెడ్ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మించేందుకు ఎన్ఎల్‌సిఐఎల్ ప్రణాళికలను రూపొందించింది. రూ. 19,422 కోట్లుగా ప్రాజెక్టు వ్యయం అంచనా తో నిర్మించనున్న ఈ కేంద్రం 1450 మెగావాట్ల విద్యుత్‌ను తమిళనాడుకు, 100 మెగావాట్లను పుదుచ్చేరికీ, 400 మెగావాట్లను కేరళకు సరఫరా చేయనుంది. ఈ ప్రాజెక్టు ఈ ఏడాది చివరిలో ప్రారంభమై 2028–29 నాటికి పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు.

రెండు థర్మల్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసే ప్రక్రియలో కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) కూడా ఉంది. ఒకటి మధ్యప్రదేశ్ ప్రభుత్వంతో ఉమ్మడి వెంచర్‌గా అమర్‌కాంతక్ వద్ద ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రం ప్రణాళికా బద్ధ సామర్థ్యం 1ఠీ660 మెగావాట్లుగా ఉండనుంది,. దీని అంచనా వ్యయం రూ. 5,600 కోట్లు. ప్రస్తుతం, ప్రాజెక్టు అనుమతుల తుది దశలో ఉంది. ఎస్ఇసిఎల్ అనుబంధ సంస్థ సిఐఎల్ రూ. 857 కోట్లను ఈక్విటీగా పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టును ఎస్ఇసిఎల్ , మధ్యప్రదేశ్ పవర్ జనరేటింగ్ కంపెనీ లిమిటెడ్ మధ్య ఉమ్మడి వెంచర్‌గా అమలు చేయనున్నాయి. ఈ ప్రాజెక్టు పని ఈ ఆర్థిక సంవత్సరం చివరిలో ప్రారంభమై, 2028 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూమిని ఇప్పటికే సేకరించారు.

అంతేకాకుండా, సిఐఎల్ మరొక అనుబంధ సంస్థ అయిన మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎంసిఎల్) పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థగా మహానది బేసిన్ పవర్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసింది. తనకు దగ్గరగా ఉన్న బసుంధరా గనుల వద్ద 2ఠీ800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఎంసిఎల్ యోచిస్తోంది. ఈ పిట్‌హెడ్ కేంద్రాన్ని రూ. 15,947 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించాలని భావిస్తుండగా, 4000 మెగావాట్ల విలువైన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలతో వివిధ రాష్ట్రాల దీని పట్ల ఆసక్తిని కనబరచాయి. ఈ ప్రాజెక్టుపై పని వచ్చే ఏడాది మధ్యలో ప్రారంభమై, 2028నాటికి పూర్తి అవుతుందని అంచనా వేస్తున్నారు.

నూతన పిథెడ్ థర్మల్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తగిన బొగ్గు తవ్వకాలు పూర్తి చేసిన భూములను కనుగొనవలసిందిగా సిఐఎల్ అనుబంధ సంస్థలన్నింటికీ బొగ్గు మంత్రిత్వ శాఖ సూచనలు జారీ చేసింది. పిథెడ్ వద్ద విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయడం తక్కువ ఖర్చుతో కూడుకోవడమే కాక తాత్కాలికంగా నిర్ణయించిన దాదాపు రూ. 2.5 ధరతోనూ, యూనిట్‌కు రూ. 1.25 అస్థిర ఖర్చుతో యూనిట్‌ను రూ. 4 కన్నా తక్కువతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడాన్ని సాధ్యం చేస్తుంది. భవిష్యత్తులో బొగ్గు మిగులు ఉంటుందనే సూచనలు అంతేకాకుండా, సిఐఎల్, ఎన్ఎల్‌సిఐఎల్ నూతన థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుతో నిలకడగా కార్యాచరణకు హామీ ఇవ్వాలని లక్ష్యంతో చేసిన నిర్ణయమిది. విద్యుత్ మంత్రిత్వ శాఖ విధానాల ప్రకారం, అవసరమైన పునరావృత ఇంధన సంభావ్యతను కూడా థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటుగా సృష్టిస్తున్నారు. తద్వారా థర్మల్, సౌర శక్తి కలయికతో విద్యుత్ ఉత్పత్తిని పెంచవచ్చు. ఇది ఆఖరు వినియోగదారులకు తక్కువ ఖర్చుతో విద్యుత్‌ను సరఫరా చేసేందుకు తోడ్పడుతుంది.

# చైనా న్యూస్ క్లిక్‌కు నిధులపై రాహుల్ గాంధీ దేశానికి క్షమాపణ చెప్పాలి

న్యూఢిల్లీ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఇండియన్ మీడియా సంస్థల్లో కొన్నిటికి చైనా నుంచి నిధులు అందుతున్నాయని 'న్యూయార్క్ టైమ్స్' ఓ కథనాన్ని ప్రచురించడంతో అలజడి మొదలైంది. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఈ కథనాన్ని ప్రస్తావిస్తూ, మీడియా న్యూస్ పోర్టల్ 'న్యూస్ క్లిక్'కు చైనా నిధులు అందడాన్ని సమర్థించినందుకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ని డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ, 'న్యూస్ క్లిక్'కు కాంగ్రెస్ అండదండలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ హస్తం 'న్యూస్ క్లిక్'తో ఉందని, 'న్యూస్ క్లిక్'పైన చైనా హస్తం ఉందని ఆరోపించారు. 'న్యూస్ క్లిక్'కు కాంగ్రెస్ ఎందుకు మద్దతిస్తోందో చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజీవ్ గాంధీ ఫౌండేషన్ చైనా నుంచి నిధులను ఏ విధంగా స్వీకరించిందో, ఆ సొమ్మును ఎక్కడ ఖర్చుపెట్టారో తెలియజేయా లన్నారు. నిధులు ఎవరు ఇచ్చారు? 'న్యూస్ క్లిక్'కు కాంగ్రెస్ ఎందుకు మద్దతిస్తోంది? అనే అంశాలను రాహుల్ స్పష్టంగా వివరించాలని డిమాండ్ చేశారు. ఒలింపిక్స్‌కు రావాలని సోనియా గాంధీని చైనా ఆహ్వానించిన తర్వాత ఈ మొత్తం కథ ప్రారంభమైందా? చెప్పాలని కోరారు.

# ఏపీలో సమ్మె సైరెన్ మోగించిన విద్యుత్ ఉద్యోగులు

అమరావతి ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఏపీలో విద్యుత్ ఉద్యోగులు సమ్మె సైరెన్ మోగించారు. తమ సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మెకు పూనుకున్నారు. దీంతో బుధవారం అర్ధరాత్రి నుంచి విద్యుత్ ఉద్యోగులంతా నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌ల సిబ్బంది మొత్తం సమ్మెలోకి దిగనున్నారు. మంగళవారం ఉద్యోగులంతా వర్క్ టూ రూల్‌లో ఉన్నారు. బుధవారం పెన్‌డౌన్ కార్యక్రమం చేపట్టనున్నారు. అలాగే రేపు సాయంత్రంలోపు మొబైల్ సిమ్‌లు ఇచ్చేయాలని ఉద్యోగులు నిర్ణయం తీసుకున్నారు. ఎమర్జెన్సీ సర్వీస్‌లు మినహా మిగతా వాటికి హాజరుకాకూడదని నిర్ణయం తీసుకున్నారు. వేతన సవరణపై యాజమాన్యం, ఉద్యోగులు మధ్య చర్చలు కొలిక్కిరాలేదు. దీంతో విద్యుత్ ఉద్యోగులు సమ్మెలోకి దిగేందుకు రెడీ అయ్యారు.

# మరువలేని విప్లవ ప్రజా గాయకుడు గద్దర్

## - వాసుదేవరావు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

హైదరాబాద్ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్ ) ఎన్నటికీ మరువలేని విప్లవ కళాకారుడు ప్రజా గాయకుడు విప్లవ కవి స్వర్గీయ గద్దర్ అని వారి కుటుంబానికి బంధుమిత్రులకు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఎంతోమంది యువతకు కళాకారులకు స్ఫూర్తినిచ్చి తన జీవితాన్ని త్యాగం చేశారని తెలిపారు. నిస్వార్థంగా ప్రజాసేవకై అంకితమైన గద్దర్ పేరుమీద ప్రభుత్వము అవార్డు ప్రకటించి రాబోయే తరంలో ఖద్దర్ ఆశయ సాధనకై కృషి చేసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వానికి స్వచ్ఛంద సంస్థలకు సూచించారు త్వరలోనే ఐపీసీ పార్టీ తరపున సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# కేశినేని చిన్ని ఉచిత మెగా మెడికల్ క్యాంపు.. సద్వినియోగం చేసుకున్న స్థానికులు

అమరావతి, ఆగష్టు 8: జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఎప్పుడూ ముందుండే కేసినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని కృష్ణలంక ఐస్ ఫాక్టరీ వద్ద కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కేసినేని ఫౌండేషన్ అధినేత కేసినేని శివనాద్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి మెగా మెడికల్ క్యాంపు ను ప్రారంభించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి అందరూ నివాళులర్పించారు. టిడిపి నాయకులు కేశినేని చిన్ని మాట్లాడుతూ పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలన్నది యన్టీఆర్ ఆశయం అన్నారు.

చంద్రబాబు ఆధ్వర్యంలో యన్టీఆర్ ఆశయాలు కొనసాగించేందుకు కేశినేని ఫౌండేషన్ ఎపుడు ముందుంటుందన్నారు.

యన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే కేశినేని ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందిసున్నాం అని గుర్తు చేశారు. ముఖ్యంగా పేద ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చి మెడికల్ క్యాంపు సేవలు సద్వినియోగం చేసుకోవడం చాలా సంతోషముగా ఉందన్నారు. పేద ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందనీ ఆరోపించారు. కేవలం వైద్యపరీక్షలు చేయడం మాత్రమే కాదు? వారికి అవసరమైన మందులు కూడా పంపిణీ చేస్తున్నాం అన్నారు. బసవతారకం ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ పరీక్షలు చేసి,అవసరమైనవారికి వైద్యం సైతం అందిస్తాం అన్నారు.

కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు పార్టీలకతీతంగా కొనసాగుతాయిన్నారు.

రానున్న రోజుల్లో టిడిపి అధికారంలోకి రావడం? చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం తథ్యం. అని దేమా వ్యక్తం చేశారు. ఈ మెగా మెడికల్ క్యాంపుకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది వేల సంఖ్యలో రోగులు నిష్ణాతులైన వైద్యుల వద్ద వైద్య చికిత్సలు అందించుకున్నారు అలాగే అవసరమైన రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి వచ్చే ఆరోగ్య అన్న క్యాంటీన్ ద్వారా ఉచిత భోజన సదుపాయాన్ని కూడా కల్పించారు.

# ఎటిసిఓల ఖాళీ భర్తీలో బ్యాక్‌లాగ్‌లు లేవు

న్యూఢిల్లీ, ఆగష్టు 8: ప్రస్తుతం 870 ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఎటిసిఓలు) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎటిసిఓ ఖాళీల భర్తీలో ఎటువంటి బ్యాక్‌లాగ్ (మిగిలి ఉన్న ఖాళీలు) లూ లేవు. ఎటిసిఓల మానవ వనరుల అవసరాలను తీర్చేందుకు 2022 నుంచి అదనంగా 796 ఎటిసిఓ స్థానాలను సృష్టించడం జరిగింది. ఖాళీగా ఉన్న ఎటిసిఓ పోస్టులను ప్రత్యక్ష నియామక పరీక్ష, దానితో పాటుగా డిపార్ట్‌మెంటల్ పరీక్షతో పాటు అంతర్గతంగా భర్తీ చేస్తున్నారు. దాదాపు 400 జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఎటిసి) పోస్టులను భర్తీ చేసేందుకు ప్రత్యక్ష నియామక ప్రక్రియ పూర్తి అయింది. ఎంపిక చేసిన అభ్యర్థులు ప్రస్తుతం మూడు శిక్షణా కేంద్రాలలో శిక్షణ పొందుతున్నారు. ఇది కాకుండా, 356 జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఎటిసి) పోస్టుల ప్రత్యక్ష నియామకానికి ఎఏఐ ప్రక్రియను ప్రారంభించింది. ఈ సమాచారాన్ని పౌర విమానయాన శాఖ సహాయమంత్రి జనరల్(డాక్టర్) వికె సింగ్ (రిటైర్డ్) సోమవారం రాజ్యసభకు ఇచ్చిన జవాబు తెలిపారు.

# నూతనోత్సాహంతో పార్లమెంటుకు వెళ్ళిన రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ ఆగష్టు 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం పునరుద్ధరణ అయిన తర్వాత నూతనోత్సాహంతో మంగళవారం ఉదయం పార్లమెంటుకు బయల్దేరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై చర్చను ఆయన ప్రారంభించబోతున్నారు. ఆయన మోదీ ప్రభుత్వ వైఫల్యాలను గట్టిగా ఎండగట్టబోతున్నారు. కాంగ్రెస్ వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం, అవిశ్వాస తీర్మానంపై చర్చను రాహుల్ గాంధీ ప్రారంభిస్తారు. మణిపూర్ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతారు. రాహుల్ జూన్‌లో మణిపూర్‌లో పర్యటించి, స్థానిక పరిస్థితులను తెలుసుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు ప్రతిపక్ష కూటమి ఇండియా (ఎ.ఔ.ఆ.ఎ.ం) ఎంపీలు కూడా ఆ రాష్ట్రంలో పర్యటించి, స్థానిక సమస్యలను పరిశీలించి, గవర్నర్‌కు, రాష్ట్రపతికి నివేదికలు సమర్పించారు. 'మోదీ ఇంటి పేరు' కేసులో రాహుల్ గాంధీ దోషి అని గుజరాత్‌లోని సూరత్ కోర్టు తీర్పు చెప్పడంతో ఆయన లోక్ సభ సభ్యత్వం రద్దయిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టులో ఆయనకు ఊరట లభించడంతో ఆయన లోక్ సభ సభ్యత్వం పునరుద్ధరణ అయింది.

# అమెరికాలోని దిగుమతిదారుల నుండి ప్రోత్సాహకరమైన ప్రతిస్పందన

న్యూఢిల్లీ, ఆగష్టు 8:పండ్ల ఎగుమతుల అవకాశాలను పెంపొందించేందుకు, వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే వ్యవసాయ మరియు ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎపెడా), తాజా దానిమ్మపండును విమానాల ద్వారా అమెరికా కి మొదటి ట్రయల్ షిప్‌మెంట్‌ను ఎగుమతి చేయడానికి సులభతరం చేసింది. అమెరికాకి దానిమ్మపండు యొక్క మొదటి ఎగుమతి సరుకును ఎపెడా చెందిన నేషనల్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ (ఔఖఖూ), అమెరికా యొక్క యానిమల్ ఉ ప్లాంట్ హెల్త్ ఇన్‌స్పెక్షన్ సర్వీస్ (అమెరికా-ఏ పీ హెచ్ ఐ ఎస్), మహారాష్ట్ర స్టేట్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ బోర్డ్, ఐకార్ దానిమ్మపై జాతీయ పరిశోధన కేంద్రం, షోలాపూర్ (ఎన్ఆర్సీ-సోలాపూర్) మరియు ఇతరులు సహకారంతో ప్రారంభించింది.

ఎపెడా చైర్మన్ శ్రీ అభిషేక్ దేవ్ మాట్లాడుతూ అమెరికాకి దానిమ్మపండు ఎగుమతులు పెరగడం వల్ల అధిక ధర లభిస్తుందని మరియు రైతుల ఆదాయం పెరుగుతుందని అన్నారు. దానిమ్మ షిప్‌మెంట్‌కు దిగుమతిదారుల నుంచి ప్రోత్సాహకరమైన స్పందన వస్తోంది.

భారతదేశం నుండి పండ్లు మరియు కూరగాయల ఎగుమతి చేసే అగ్రగామిగా ఉన్న ఎపెడా రిజిస్టర్డ్ '. ఐ ఎన్ ఐ ఫార్మ్స్' ద్వారా దానిమ్మపండు యొక్క ట్రయల్ షిప్‌మెంట్ జరిగింది. ఇది నేరుగా రైతులతో పని చేయడం ద్వారా అరటి మరియు దానిమ్మ యొక్క విలువ గొలుసు వ్యవస్థ ను నిర్మించింది. ఆగ్రోస్టార్ గ్రూప్‌లో భాగమైన ఐ ఎన్ ఐ ఫార్మ్స్ ప్రపంచవ్యాప్తంగా 35 దేశాలకు ఎగుమతి ఉత్పత్తులతో రైతులకు వ్యవసాయ శాస్త్రం, వ్యవసాయ-ఇన్‌పుట్‌లు మరియు ఆఫ్-టేక్ పూర్తి సేవలు అందిస్తోంది. సుదూర మార్కెట్ మరియు అధిక ధర తో కూడిన ఎగుమతి వాణిజ్య కార్యకలాపాల నేపథ్యంలో దానిమ్మపండు యొక్క ట్రయల్ షిప్‌మెంట్ ఎగుమతి నాణ్యమైన పండ్లను ఎగుమతి చేసేలా ద్వారా భారతీయ ఎగుమతిదారులు మరియు అమెరికా దిగుమతిదారులలో సామర్థ్యాలను పెంపొందించడంలో సహాయపడుతుంది.

అమెరికా మార్కెట్‌లలో భారతీయ మామిడి పండ్లకున్న గిరాకీ పట్ల ఉత్సాహంగా ఉన్న ఎగుమతిదారులు యుఎస్ఎలో దానిమ్మ కూడా విజయవంతమైన ఉత్పత్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దానిమ్మ ఎగుమతి విలువ గొలుసులో ట్రేసబిలిటీని నిర్ధారించడం కోసం, ఎపెడా చే అభివృద్ధి చేయబడిన వ్యవస్థ అయిన అనార్ నెట్ కింద వ్యవసాయ క్షేత్రాలను నమోదు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎపెడా రోజూ ప్రచార చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తుంది. అమెరికా మరియు ఆస్ట్రేలియాలో అధిక నాణ్యత గల భారతీయ దానిమ్మలను అనుమతించడానికి మార్గాన్ని సుగమం చేయడం ద్వారా మార్కెట్ యాక్సెస్‌ను పొందడంలో ఎపెడా గణనీయమైన పాత్ర పోషించింది.

అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ మరియు సూపర్ ఫ్రూట్ లక్షణాల కారణంగా, మహారాష్ట్ర నుండి 'భగ్వా' దానిమ్మ గణనీయమైన ఎగుమతి సామర్థ్యాన్ని కలిగి ఉంది. 'భగ్వా' రకానికి చెందిన దానిమ్మకు ఓవర్సీస్ మార్కెట్‌లో గణనీయమైన డిమాండ్ ఉంది. దేశం నుండి దానిమ్మ ఎగుమతిలో మహారాష్ట్రలోని ఎ2022-23లో, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), బంగ్లాదేశ్, నేపాల్, నెదర్లాండ్స్, సౌదీ అరేబియా, శ్రీలంక, థాయిలాండ్, బహ్రెయిన్, ఒమన్ వంటి దేశాలకు 58.36 మిలియన్ డాలర్ల విలువైన 62,280 మెట్రిక్ టన్నుల దానిమ్మ ఎగుమతి చేయబడింది. ఉద్యాన పంటల ఉత్పత్తిలో భారతదేశం రెండవ స్థానంలో ఉంది. 2021-22లో, భారతదేశం మొత్తం 333.20 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉద్యాన పంటల ఉత్పత్తిని నమోదు చేసింది, అందులో పండ్లు మరియు కూరగాయల వాటా 90%. 2021-22లో పండ్ల మొత్తం ఉత్పత్తి 107.10 ఎం ఎం టీ మరియు దానిమ్మ సుమారు 3 ఎం ఎం టీ. ప్రపంచంలో దానిమ్మ ఉత్పత్తిలో భారతదేశం ఏడవ స్థానంలో ఉంది మరియు మొత్తం సాగు విస్తీర్ణం 2,75,500 హెక్టార్లు. భారతదేశంలో, మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, రాజస్థాన్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రధాన దానిమ్మ పండించే రాష్ట్రాలు. ఎపెడా దానిమ్మ ఎగుమతులకు ప్రోత్సాహాన్ని అందించడానికి మరియు సరఫరా గొలుసులోని అడ్డంకులను తొలగించడానికి దానిమ్మ కోసం ఎగుమతి ప్రమోషన్ ఫోరమ్(ఈ పీ ఎఫ్) లను ఏర్పాటు చేసింది. ఈ పీ ఎఫ్ లో వాణిజ్య శాఖ, వ్యవసాయ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ రిఫరల్ లేబొరేటరీలు మరియు ఉత్పత్తి యొక్క తొలి పది ప్రముఖ ఎగుమతిదారుల ప్రతినిధులు ఉన్నారు. ఎపెడా దానిమ్మపండు విలువ గొలుసుకు ముందు ఉత్పత్తి, ఉత్పత్తి, పంట అనంతర, లాజిస్టిక్స్, బ్రాండింగ్ నుండి మార్కెటింగ్ కార్యకలాపాల వరకు సమస్యలను పరిష్కరించడానికి నిరంతర ప్రక్రియలో అనేక కార్యక్రమాలు చేపట్టింది. అంతేకాకుండా, ప్రైవేట్ రంగంలో 250 కంటే ఎక్కువ ఎగుమతి ఆధారిత యూరోపియన్ యూనియన్ కంప్లైంట్ ప్యాక్ హౌస్‌లను స్థాపించడంతోపాటు, ఎగుమతుల కోసం ఉమ్మడి మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక సహాయం కూడా అందించబడింది. ఎపెడా నిర్దిష్టదేశంలో ఎగుమతి ప్రచార కార్యక్రమాల కోసం వ్యూహాలను రూపొందించింది. కొత్త మార్కెట్లలో ఎగుమతి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు యూరోపియన్ దేశాలు, మధ్యప్రాచ్యం మరియు ఆగ్నేయాసియా దేశాల కోసం అంతర్జాతీయ కొనుగోలుదారుల అమ్మకందారుల సమావేశాలను నిర్వహించింది. వ్యవసాయ మరియు ప్రాసెస్ చేయబడిన ఆహార ఉత్పత్తుల ఎగుమతుల కోసం వివిధ దేశాలలో బీ 2 బీ ప్రదర్శనలు నిర్వహించడం, ఉత్పత్తి-నిర్దిష్ట మరియు సాధారణ మార్కెటింగ్ ప్రచారాల ద్వారా కొత్త సంభావ్య మార్కెట్‌లను అన్వేషించడం వంటి వ్యవసాయ మరియు ప్రాసెస్ చేయబడిన ఆహార ఉత్పత్తుల ఎగుమతి ప్రమోషన్ కోసం భారత రాయబార కార్యాలయాల క్రియాశీల ప్రమేయం ద్వారా ఎపెడా తీసుకున్న వివిధ కార్యక్రమాల ఫలితం. ఎపెడా అస్సాంలోని గౌహతిలో ఈశాన్య రాష్ట్రాల నుండి సహజ, సేంద్రీయ మరియు జీ ఐ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి సామర్థ్యాన్ని పెంచడంపై ఒక సమావేశాన్ని కూడా నిర్వహించింది. అంతర్జాతీయ మార్కెట్ అనుసంధానాలను సృష్టించడం ద్వారా అస్సాం మరియు పొరుగు రాష్ట్రాల్లో పండించే సహజ, సేంద్రీయ మరియు జీ ఐ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిని ప్రోత్సహించడం ఈ సదస్సు యొక్క లక్ష్యం.

లడఖ్ కేంద్ర పాలిత ప్రాంతం సహకారంతో, ఎపెడా ఇటీవల ఒక అంతర్జాతీయ కొనుగోలుదారుల అమ్మకందారుల సమావేశాన్ని నిర్వహించింది. లడఖ్ నుండి నేరేడు పండ్లు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. లడఖ్ మరియు జమ్మూ మరియు కాశ్మీర్‌లోని యూ టీ లకు చెందిన పద్దెనిమిది మంది వ్యవస్థాపకులు ఆప్రికాట్లు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తుల శ్రేణిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భారతదేశం, అమెరికా, బంగ్లాదేశ్, ఒమన్ మరియు యూ ఏ ఈ నుండి 20 మంది కొనుగోలుదారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట, ఆగష్టు 8: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తుందని మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేటలోని ఇందిరమ్మ కాలనీలో.. అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తెలంగాణ రియాజ్ మాతృమూర్తి సౌరబీ ప్రయాజ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న మంత్రి

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని భరోసానిచ్చారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో ప్రజల వినతులను స్వీకరించి సమస్యలను పరిష్కరించారు. పెండింగ్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు కడారి సతీష్ యాదవ్, గంగ లింగారెడ్డి ,స్వామి తదితరులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కోసం అంతిమ యుద్ధం: మంద కృష్ణమాదిగ




ఆదిలాబాద్, ఆగష్టు 8: ఎస్సీ వర్గీరణకు బిల్లు ప్రవేశ పెట్టేందుకు అన్ని పార్టీలు ఎన్నికలకు ముందు మోసపూరిత వాగ్దానాలు చేసి కాలాన్ని వెళ్లదీస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవసాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఆవేదన వ్యక్తంచేశారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలోని ఎం ఆర్ఆర్ గార్డెన్ లో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత స్థానిక కొత్త బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు స్థానిక ఎమ్మార్పీఎస్ నాయుకుల అధ్వర్యంలో స్వాగత ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30ఏళ్లుగా ఎస్సీ వర్గీకణకై పోరాడుతూనే ఉన్నామని అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సమయాల్లో మాదిగలను ఓట్లు వేయించేందుకు వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి తప్పుతున్నారని , కేవలం రాజకీయాలకు పావులుగా వాడుకుంటున్నారని అన్నారు.

హైదరబాద్ లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ ను విజయ వంతం చేయాలని , ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత సాధించేందుకు అంతిమ యుద్దానికి మాదిగ ఉప కులాలు సిద్దం కావాలన్నారు. సుమారు 30లక్షల మందితో నిర్వహించే సభకు మాదిగ ఉప కులాలు ప్రతి ఇంటికి తాళం వేసి హైదరాబాద్ నగరానికి చేరుకోవాలని మంద కృష్ణ పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాటలు కార్యరూపం దాల్చలేదని ఈ వర్షా కాలం పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో కాంగ్రెన్ నాయకులు దాసరపు శ్రీనివాస్, రామిళ్ళ రాధిక ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు

# వచ్చే వారం చత్తీస్‌ఘడ్ నుంచి ఖర్గే ఎన్నికల ప్రచారం షురూ

న్యూఢిల్లీ, ఆగష్టు 8:సార్వత్రిక ఎన్నికలకు ముందు సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్న అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాన పార్టీలు సంసిద్ధమవుతున్నాయి. ఈ ఏడాది చివరిలో జరిగే తెలంగాణ, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరాం ఎన్నికలకు ప్రచారాన్ని ప్రారంభించేందుకు కాంగ్రెస్ కసరత్తు సాగిస్తోంది.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన వెంటనే వచ్చే వారం చత్తీస్‌గఢ్ నుంచి ప్రచార పర్వానికి తెరలేపేందుకు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే సంసిద్ధమయ్యారని ఆ పార్టీ వర్గాలు మంగళవారం వెల్లడించాయి. ఆపై త్వరలో ఎన్నికలు జరగనున్న అయిదు రాష్ట్రాల్లో ప్రచార ర్యాలీలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆగస్ట్ 13న రాయ్‌పూర్‌లో జరిగే ర్యాలీతో ప్రచార పర్వానికి ఖర్గే శ్రీకారం చుడతారు. ఇక 18న తెలంగాణలో, 22న మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో, 23న రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో జరిగే ర్యాలీల్లో పాల్గొంటారు.

కాంగ్రెస్ చీఫ్ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పార్టీ ప్రధాన కార్యాలయంలో నేతలతో సంప్రదింపులు చేపడుతున్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ : ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



జోగులాంబ గద్వాల, ఆగష్టు 8: దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామాల్లోకి వివిధ పార్టీలకు చెందిన పగటివేషగాళ్లు కుల, మతాల పేరుతో ఓట్లు దండుకోవడానికి వస్తున్నారని, వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మల్దకల్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు, గార్లపాడు గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరారు.

**పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి**

వారికి బీఆర్ఎస్ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీలోనే కార్యకర్తలకు సరైన గౌరవం లభిస్తుందన్నారు. ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరే కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో లక్ష్మన్న, సంజీవులు, యాకోబు, దేవరాజు, జయన్న, వెంకటేశ్వర రెడ్డి, జనార్దన్ రెడ్డి, గోపాల్, శివ గౌడ్ ఉన్నారు.

# ఆహార శుద్ధి పరిశ్రమ కోసం పీఎల్ఐ పథకాలు

న్యూఢిల్లీ, ఆగష్టు 8:'ఆహార శుద్ధి పరిశ్రమ కోసం ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకం' (పీఎల్ఐఎన్ఎఫ్‌పీఐ) కోసం ?10,900 కోట్ల బడ్జెట్‌ను 2021 మార్చి 31 కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. 2021-22 నుంచి 2026-27 వరకు ఇది అమలవుతుంది. ఈ పథకంలో మూడు భాగాలు ఉంటాయి: నాలుగు ప్రధాన ఆహార ఉత్పత్తుల విభాగాల్లో తయారీని ప్రోత్సహించడం, ఎస్ఎంఈల వినూత్న/సేంద్రీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం, భారతీయ బ్రాండ్‌లకు విదేశాల్లో ప్రచారం, మార్కెటింగ్‌కు మద్దతు ఇవ్వడం. దీనికి అదనంగా, 'తృణధాన్యాల ఆధారిత ఉత్పత్తుల కోసం పీఎల్ఐ పథకం'ను (పీఎల్ఐఎస్ఎంబీపీ) ?800 కోట్ల వ్యయంతో 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది, పీఎల్ఐఎన్ఎఫ్‌పీఐ పొదుపులను ఇది ఉపయోగించుకుంటుంది. ఈ పథకం ఆహార శుద్ధి పరిశ్రమ సామర్థ్యాన్ని పెంచుతుంది. శుద్ధి సామర్థ్యాన్ని విస్తరించే ప్రణాళికతో ఉన్న ఆహార తయారీ సంస్థలకు మద్దతుగా నిలుస్తుంది. ప్రఖ్యాత భారతీయ బ్రాండ్ల వృద్ధికి ఆసరా ఇస్తుంది, ప్రపంచ మార్కెట్‌లో భారతీయ ఆహార బ్రాండ్ల వినియోగాన్ని పెంచుతుంది, మరిన్ని ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది, రైతులకు అధిక ఆదాయానికి భరోసా ఇస్తుంది.

ఆహార శుద్ధి రంగాన్ని ప్రోత్సహించడానికి మంత్రిత్వ శాఖ మూడు ప్రధాన పథకాలను అమలు చేస్తోంది: ప్రధాన్ మంత్రి కిసాన్ సంపద యోజన (పీఎంకేఎస్‌వై), ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం. ఈ మూడు పథకాలు మొత్తం ఆహార శుద్ధి విలువ గొలుసుకు సంపూర్ణ మద్దతు అందిస్తాయి, అంతర్జాతీయ నాణ్యత ఉ భద్రత ప్రమాణాలను అందుకోవడంలో సాయపడతాయి. ఆహార నాణ్యత ఉ భద్రత ప్రమాణాల కోసం ఆహార శుద్ధి రంగంలో పరిశోధన ఉ అభివృద్ధిని ప్రోత్సహించడం పీఎంకేఎస్‌వై లక్ష్యాల్లో ఒకటి. ఈ పథకంలో, గ్రాంట్ రూపంలో ఆర్థిక సహాయం అందితుంది. సాధారణ ప్రాంతాల్లో 50% పరికరాల ఖర్చులు, సంక్లిష్ట ప్రాంతాల్లో 70% పరికరాల ఖర్చును ఈ పథకం భరిస్తుంది. పీఎంకేఎస్‌వై పథకాన్ని "ఆహార భద్రత ఉ నాణ్యత హామీ మౌలిక సదుపాయాల" పథకం అని కూడా పిలుస్తారు. దీని కింద, దేశవ్యాప్తంగా ఆహార పరీక్ష ప్రయోగశాలల స్థాపన ఉ అభివృద్ధి కోసం కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగ సంస్థలు, విశ్వవిద్యాలయాలకు ఆర్థిక సాయం అందితుంది. ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలకు అనుగుణంగా ఈ కార్యక్రమం ఉంటుంది.

ఇథనాల్ ఉత్పత్తిని పెంచడానికి, కేంద్ర ప్రభుత్వం 'ఇథనాల్ బ్లెండెడ్ విత్ పెట్రోల్' (ఈబీపీ) కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. 2018 నుంచి 2022 వరకు, వివిధ ఇథనాల్ వడ్డీ రాయితీ పథకాలను తీసుకురావడం జరిగింది. కొత్త డిస్టిలరీలను స్థాపించడానికి, లేదా ఇప్పటికే ఉన్న వాటి సామర్థ్యం పెంచేలా పారిశ్రామికవేత్తలను ఇది ప్రోత్సహిస్తుంది. ఈ పథకం ఇథనాల్ ఉత్పత్తి వృద్ధిని ప్రోత్సహించడానికి, బ్యాంకులు/ఆర్థిక సంస్థలు ఐదేళ్లపాటు వసూలు చేసే వడ్డీలో 6% లేదా 50% వడ్డీ రాయితీలో ఏది తక్కువైతే రాయితీగా అందుతుంది. దీంతోపాటు, ఒక సంవత్సరం మారటోరియం అమలవుతుంది. ఇథనాల్ ఉత్పత్తిని మరింతగా ప్రోత్సహించడానికి, 2021లో, ధాన్యం నుంచి ఇథనాల్ ఉత్పత్తి చేయడాన్ని కూడా ఈ పథకాల కిందకు తీసుకురావడం జరిగింది.

భారత ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ, ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజనను (పీఎంకేఎస్‌వై) అమలు చేస్తోంది. ఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల ఇబ్బందులను ఇది పరిష్కరిస్తుంది, ఆహార శుద్ధి రంగంలో నూతన సాంకేతికతను తీసుకువచ్చేలా ప్రోత్సహిస్తుంది. ఆహార శుద్ధి రంగంలో సరఫరా గొలుసు, నిల్వ సామర్థ్యాలను మెరుగుపరచే సౌకర్యాల ఏర్పాటుకు పీఎంకేఎస్‌వై సాయం చేస్తుంది. ఈ పథకం కింద 1,281 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది.

ఆర్థిక సాయం ఉ ఇతర ప్రయోజనాల ద్వారా ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన, సాంకేతికత, సామర్థ్య విస్తరణ కోసం ఎస్ఎంఈలకు పీఎంకేఎస్‌వై సాయం చేస్తుంది. దీనివల్ల ఎస్ఎంఈల శుద్ధి స్థాయి, ఉత్పత్తి నాణ్యత, మార్కెట్ వినియోగం మెరుగుపడ్డాయి. ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరిగాయి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో 13.09 లక్షల మందికి ఉద్యోగాలు లభింజచాయి.

మంత్రిత్వ శాఖ, తాను అమలు చేస్తున్న మూడు ప్రధాన పథకాలు పీఎంకేఎస్‌వై, పీఎంఎఫ్ఎంఈ, పీఎల్ఐ ద్వారా ఆహార శుద్ధిని, స్థిరత్వాన్ని ప్రోత్సహిస్తోంది. తద్వారా ఆహార నష్టాలను తగ్గిస్తోంది. సాంకేతికత ఆధారిత ఆహార శుద్ధి ప్రాసెసింగ్ ఆవిష్కరణ, నాణ్యత, భద్రత, వ్యాపారంతో స్థిరత్వాన్ని ప్రోత్సహిస్తూ ఉత్పత్తిని పెంచడం పీఎంకేఎస్‌వై పరిధిలోని ఆర్‌డీ పథకం లక్ష్యంగా పెట్టుకుంది. వినూత్న ఉత్పత్తులపై దృష్టి పెట్టే ఎంఎస్ఎంఈలను పీఎల్ఐ పథకం ప్రోత్సహిస్తుంది. తృణధాన్యాల ఆధారిత ఉత్పత్తుల పీఎల్ఐ పథకం కూడా తృణధాన్యాల సాగును ప్రోత్సహిస్తుంది. వీటి సాగుకు తక్కువ వనరులు సరిపోతాయి, అద్భుతమైన పోషకాలను అందిస్తాయి, వాతావరణం మార్పులను తట్టుకోగలవు. స్థిరత్వం లక్ష్యాన్ని సాధించడంలో ఈ పథకం సాయపడుతుంది.

ప్రపంచవ్యాప్తంగా "బ్రాండ్ ఇండియా"ను ప్రోత్సహించడానికి, విదేశాల్లో ప్రచారం, మార్కెటింగ్ చేసే సంస్థలకు 'ఆహార శుద్ధి పరిశ్రమ కోసం పీఎల్ఐ పథకం' మద్దతుగా నిలుస్తుంది. అంతర్జాతీయ బ్రాండింగ్‌పై ఖర్చు చేసిన సంస్థలు, ఆ వ్యయాల్లో 50%ను ఆర్థిక ప్రోత్సాహకాలుగా అందుకుంటాయి. ఆహార ఉత్పత్తుల అమ్మకాలలో 3% లేదా సంవత్సరానికి 50 కోట్లలో ఏది తక్కువైతే అది కంపెనీలకు సాయంగా లభిస్తుంది. ప్రస్తుతం, పీఐఎల్ పథకం కింద 77 దరఖాస్తులు లబ్ధి పొందుతున్నాయి. కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ ప్రహ్లాద్ సింగ్ పటేల్ ఈ రోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారాన్ని అందించారు.

# బీఆర్ఎస్‌ది అభివృద్ధి.. ప్రతిపక్షాలది దుర్బుద్ధి : బి. వినోద్‌కుమార్



తిమ్మాపూర్ ఆగస్టు 8 : 'రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందు నిలుపుతున్న బీఆర్ఎస్‌ది అభివృద్ధి విధానమని.. ఓర్వలేని ప్రతిపక్షాలు దుర్బుద్ధితో ఆరోపణలు చేస్తున్నాయి' అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ ఉద్ఘాటించారు. రాష్ట్రం రాక ముందు ఉన్న పరిస్థితులు ఎలా ఉండేవి.. ఇప్పుడు ఎలా ఉన్నవో ఆలోచించుకోవాలని ప్రజలకు సూచించారు. నిధులు, నీళ్లు, నియామకాలు లేక యువత తీవ్రవాదంపై ఆకర్షితులవుతున్నదని గుర్తించే కేసీఆర్ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించారని చెప్పారు.

కొట్లాడి సాధించిన తెలంగాణను ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా గన్నేరు మండలం గుండ్లపల్లి వద్ద డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణంతో గన్నేరువరం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. సీఎం కేసీఆర్ బృహత్తమైన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి బీడు భూములకు నీరందిస్తున్నారన్నారు. 25 వేల మెగావాట్ల పవర్ ప్లాంట్ల నిర్మాణంతో 24 టంటల ఉచిత కరెంట్ అందుతున్నదన్నారు. మిషన్ కాకతీయ కింద 44 వేల చెరువులను పునరుద్ధరించామన్నారు. ఈ కారణంగానే మొన్న కురిసిన భారీ వర్షాలకు ఒక్క చెరువు కట్టకూడా తెగలేదని చెప్పారు. కొందరు ప్రతిపక్ష నాయకులు సీఎం కేసీఆర్ అప్పులు చేస్తున్నారని అసంబద్ధ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. అప్పులు చేస్తున్నది అభివృద్ధి కోసమేనని స్పష్టం చేశారు. ఈసందర్భంగా యాదవులు గొంగడి వేసి గొర్రెపిల్లను బహూకరించారు. కార్యక్రమంలో సుడా చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణరావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, జడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి ఉన్నారు.

# మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



వనపర్తి, ఆగస్టు 8 : ఏ వృత్తిలోనైనా నిబద్ధతతో పనిచేస్తే తగిన డబ్బు, గౌరవం లభిస్తాయని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని 350 మంది ప్లంబింగ్, ఎలక్ట్రిషియన్ సంఘం సభ్యులు.. ఆ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్‌సాగర్, సగర సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్య సాగర్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కార్యాలయంలో మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మనం చేసే పనిని చిన్నదని భావించవద్దని, నిబద్ధతతో పనిచేస్తే అందులో గౌరవం లభిస్తుందన్నారు. వృత్తి నైపుణ్య శిక్షణలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తుమన్నారు. కులవృత్తులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదన్నారు. తండాల్లో, గ్రామాల్లో నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇండ్లను చూస్తుంటే హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న ఫీలింగ్ కలుగుతుందన్నారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అటవీశాతం 7.7 శాతం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్, శిక్షణా తరగతుల జిల్లా అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్ గౌడ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుకు ఆధార్ తప్పనిసరి

హైదరాబాద్, ఆగష్టు 8: తప్పులకు తావు లేకుండా ఓటరు జాబితా తయారీకి ఆర్ఓలు, ఈఆర్ఓలు చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ సూచించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆర్ఓ, ఈఆర్ఓలతో సోమవారం జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లాలో ఓటింగ్ 100శాతం పెరిగేలా నగర వ్యాప్తంగా పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడానికి బీఎల్ఓలు, ఈఆర్ఓ, ఆర్ఓలు చర్యలు తీసుకోవాలని రోనాల్డ్ రోస్ పేర్కొన్నారు. ఓటరు జాబితాలో కొత్త ఓటరు నమోదు, డెత్, షిఫ్టింగ్‌లను ఫారం-6, ఫారం-7, ఫారం-8ల ద్వారా చేపట్టాలని, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సహకరించాలని తెలిపారు. ప్రతి కాలనీ, గేటెడ్ కమ్యూనిటీలో ఒక ప్రత్యేకమైన రోజును ఓటు నమోదుకు కేటాయించి బీఎల్ఓలు ఆయా కాలనీలలో నేరుగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి సంబంధిత రిసిప్ట్, రిఫరెన్స్‌ను దరఖాస్తు దారులకు అందజేస్తారని తెలిపారు. ఓటరు నమోదుకు తప్పనిసరిగా మొబైల్, ఆధార్ నంబర్లను అనుసంధానం చేయాలని రోనాల్డ్ రోస్ తెలిపారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఇంటినంబర్లు డ్రాఫ్ట్‌ను ప్రచురణ చేస్తామని కమిషనర్ పేర్కొన్నారు. ఓటర్లు, ఓటర్ హెల్ప్‌లైన్, సీఈఓ వెబ్‌సైట్, ఎలక్షన్ కమిషన్ టోల్ ఫ్రీ నంబరు 1950 ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని కమిషనర్ తెలిపారు. ఫైనల్ ఓటరు జాబితాను ప్రతి పోలింగ్ స్టేషన్‌లో బీఎల్ఓ వద్ద, వార్డు ఆఫీసులో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. పోలింగ్ రోజు ఓటరు తమ పేరును ఓటరు జాబితాలో ఉండి, భారత ప్రభుత్వం సూచించిన 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి కలిగి ఉండాలని చెప్పారు. ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డును నేరుగా ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా ప్రత్యేకంగా క్యాంపెయిన్‌లతో పాటు రద్దీ ఉన్న ప్రదేశాలు, బస్ బేలు, రైల్వే స్టేషన్లలో, ప్రార్థన స్థలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటరు జాబితాను రూపొందించి ఓటర్లకు అందించాలని జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ తెలిపారు. ఓటరు జాబితాలో సాధారణంగా జరుగుతున్న ఏడు తప్పిదాలను ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా సరిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటరు నివాసముంటున్న పోలింగ్ బూత్ పరిధిలోనే తన ఓటును సరిచేయడం, లింగ మార్పు, అడ్రస్ వంటి తప్పిదాల మార్పులు, చేర్పుల కోసం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈఆర్ఓలు నిర్ణీత తేదీ, సమయాలలో నగర వ్యాప్తంగా ఉన్న కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలలో ఓటరు నమోదుకు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల ద్వారా చర్యలు తీసుకోవాలని సర్ఫరాజ్ తెలిపారు. ఇందుకు బ్యానర్లు, మొబైల్ వ్యాన్‌లు, స్వచ్ఛ ఆటోల ద్వారా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ ఆర్ఓ, ఎన్నికల అధికారి శంకరయ్య, జాయింట్ కమిషనర్ మంగతాయారు, ఆర్ఓ, ఈఆర్ఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే పోటీలలో సీఎస్కెఐ క్రీడాకారులకు పతకాలు




కరీంనగర్, ఆగష్టు 8: (నేటనిజం (ప్రతినిధి): ఢిల్లీలోని తలకటోర ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో సీఎస్కెఐ క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో క్రీడాకారులు అద్భుతంగా రాణించి, కప్ తో పాటు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుసీఎస్కెఐ చైర్మన్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ నెల 4,5,6వ తేదీలలో ఢిల్లీలోని తలకటోర ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో నగరానికి చెందిన కాంటనెంటల్ షోటోకాన్ కరాటే డో ఇండియా నేషనల్ అకాడెమి 11 మంది క్రీడాకారులు 17 పతకాలు సాధించడం అభినందనీయమని అన్నారు. జూనియర్ కేటగిరిలో కే పావని కుమిటిలో కాంస్యం పతకం, కాడెట్స్ విభాగము కుమిటీలో అబ్దుల్ రహీమ్ కాంస్యం, ఇ నిక్షిప్త్ సాయి కాంస్యం, పి శ్రీనిధి కాంస్యం, సబ్ జూనియర్ కేటగిరీ సీహెచ్ అమ్రుత్విక కటాలో కాంస్యం, కుమితి లో గోల్డ్, గి అనన్య కటాలో గోల్డ్, కుమిటీలో కాంస్యం, ఎన్ స్వస్తిక కటలో గోల్డ్, కుమిటి లో కాంస్యం, ఎం సహస్ర కటాలో సిల్వర్, కుమిటిలో కాంస్యం, పి శ్రేయాన్స్ కటాలో సిల్వర్, కుమిటిలో కాంస్యం, వై విశ్వక్ సేన్ కటాలో సిల్వర్, సీహెచ్ శ్రీవర్షిని కటా, కుమితిలో కాంస్యం పతకాలు సాధించినట్లుసీఎస్కెఐ ఇండియా చీఫ్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సెన్సయి ఇ. శ్రీనివాస్ తెలిపారు. ఈ పోటీలలో టీమ్ మేనేజర్ గా గి శ్వేత వ్యవహరించారు. 8 దేశాలు అలాగే 26 రాష్ట్రాల నుండి 1400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పతకాలు, టీమ్ కప్ లు సాధించిన క్రీడాకారుల ను సీఎస్కెఐ చైర్మన్, బీఆరెస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్యదర్శి మాడుగుల ప్రవీణ్, కోశాధికారి వంగల శ్రీధర్,ఉపాధ్యక్షులు పెద్ది సందీప్ లు అభినందించారు.

# మద్యం దుకాణాల దరఖాస్తుల కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి శ్రీనివాస్

మహబూబ్‌నగర్, ఆగష్టు 8:మద్యం దుకాణాలకు టెండర్ల దరఖాస్తులలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. గౌడ కోటాలో మహబూబ్ నగర్ లోని 3, 5, 15 షాపులకు దరఖాస్తు సమర్పించేందుకు వచ్చిన శివలీల స్వయంగా మంత్రికి దరఖాస్తును సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా కుల వృత్తి మేము చేసుకుందామని మద్యం దుకాణానికి దరఖాస్తు సమర్పించేందుకు వచ్చామని, ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుకాణాలను గౌడ కులస్తులకు కేటాయించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో గౌడ కులస్తులకు కోటాను మరింత పెంచాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు అన్ని కులవృత్తులను ప్రోత్సహిస్తున్నారని, ప్రత్యేకించి మద్యం దుకాణాలను గౌడ కుల వృత్తి అయిన మద్యం అమ్మకాలు చేసుకునేందుకు మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ కులస్తులకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందన్నారు.

స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మీ కుల వృత్తి మీరే చేసుకోవాలని అన్న ఉద్దేశంతోనే మద్యం దుకాణాలు కేటాయించారని తెలిపారు. భవిష్యతులో గౌడ కులస్తులకు మద్యం దుకాణాల కోటాను మరింత పెంచుతామని తెలిపారని, భవిష్యత్తులో మద్యం దుకాణాల కేటాయింపులు గౌడన్నలకు పెరుగుతాయని తెలిపారు. దేశంలో కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకొచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని మంత్రి తెలిపారు. కాగా మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణలో భాగంగా ఇప్పటివరకు మహబూబ్ నగర్ జిల్లాలో 23 దరఖాస్తులు రాగా ఈనెల 18 వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం ఉంది.

# కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో అబాకస్‌పై విద్యార్థులకు అవగాహన



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 8:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులకు అబాకస్ పై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అబాకస్ వల్ల గణితంలో సులువుగా సమస్యలను పరిష్కరించే మెలకువలను విద్యార్థులకు వివరించారు. అబాకస్ తో గణిత సమస్యలను సులువుగా పరిష్కరించవచ్చని సూచించారు.

ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసుపియ, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సామాజిక స్పృహ కల్పించడానికే ఎన్నికలు

**–అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి**
**–అట్టహాసంగా కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవం**



కరీంనగర్, ఆగష్టు 8: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ పట్టణంలోని స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్ట్స్ ప్రాంగణంలో వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం మంగళవారం అట్టహాసంగానిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక స్పృహ కల్పించడానికే అల్ఫోర్స్ లో ఎన్నికల నిర్వహణ చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు భాద్యతపట్ల చక్కటి అవగాహన, భాద్యతలను నిర్వర్తించే విధానాలను తెలియపర్చాలని, తద్వారా సమాజంలో ఉత్తమంగా ఉంచవచ్చని అన్నారు. ల

పాఠశాలలో ఇటీవల కాలంలో ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఎన్నికలు నిర్వహించడం వలన సంక్షేమం జరుగుతుందని, ప్రజలకు కావల్సిన అవసరాలను సమకూర్చవచ్చునని అభిప్రాయపడ్డారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికలకు ప్రత్యేకత ఉన్నదని, ప్రజలకు ఆపన్నహస్తంగా ఉంటుందని తెలిపారు. ఎన్నికలు పెద్దన్న పాత్ర పోషిస్తుందని, ప్రజల మనోభావాలకు ధర్పణం అని చెప్పారు.

విద్యార్థులకు ప్రాథమిక దశనుండే వివిధ భాద్యతల పట్ల చక్కటి అవగాహన కల్పించాలని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికై ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం సైతం రెట్టింపైన ఉత్సాహంతో పాఠశాలలోని వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్‌కు ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల వాతావరణం కల్పించే విధంగా నిర్వహించడం కొనసాగినదని చెప్పారు. పాఠశాలలోని "తేజస్", "సరస్", "ధృవ", "లక్ష్య" విభాగాలకు బాలబాలికలకు వేరు వేరుగా ఎన్నికల పోటీలను నిర్వహించడం జరిగినదని తెలిపారు. విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపడానికై, శక్తి సామర్థ్యాలను పెంపొందించడానికై, ప్రత్యేకంగా సామాజిక స్పృహను కల్పించడానికై ఎన్నికలను అట్టహాసంగా కరోనా ప్రోటోకాల్ను పాటిస్తూ నిర్వహించడం జరిగినదని చెప్పారు.

ప్రమాణస్వీకారోత్సవంలో భాగంగా విద్యార్థులచేత భాద్యతలను పాఠశాలకు అనుగునంగా, తోటి విద్యార్థుల్లో సోధర భావం పెంపొందించే విధంగా స్నేహ పూర్వకమైన వాతావరణం ఏర్పాటు చేసి, ఆదర్శంగా విధులను నిర్వర్తిస్తామని విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. విద్యార్థులకు నాయకత్వ విశిష్టతను, నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధానాలను స్పష్టంగా తెలియజేశారు. నాయకత్వ లక్షణాలను బలపర్చడానికై ప్రత్యేక నాటికను ప్రదర్శించి, సభికులను ఆహుతులను చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం తోటి విద్యార్థులు ఎన్నికైన వారికి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**–మంత్రి కే తారక రామారావు**
**–ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి కేటీఆర్ ఆదేశం**
**–పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 8:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రాజన్న ఆలయ గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులనుబతుకమ్మ పండుగలోగా పూర్తి చేయాలనీ రాష్ట్ర మంత్రి కే తారక రామారావు ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, మూడు షిఫ్ట్ లలో మిషన్ మోడ్ లో పనులు చేపట్టాలన్నారు. మంగళవారం మంత్రి కేటీఆర్ స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబు, జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవిలతో కలిసి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

మొదట వేములవాడ పట్టణంలోని నంది కమాన్ జంక్షన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం చింతల తండా గ్రామపంచాయతీలో 42 డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

జిల్లా దవాఖానలో డయాలసిస్ సెంటర్, డీఈఐసీ సెంటర్, మాతృసేవా కేంద్రాలను, హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన బయోగ్యాస్ ప్లాంటును ప్రారంభిచారు. మూలవాగు బండ్ పార్క్, మహాలక్ష్మి అమ్మవారి ఆలయం సమీపంలో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని, మూల వాగు వద్ద అత్యాధునిక హంగులతో ఏర్పాటుచేసిన వాకింగ్ ట్రాక్‌ను, శ్యామకుంట జంక్షన్ వద్ద కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించారు. ఆ వెంటనే గుడి చెరువు అభివృద్ధి పనులకు, బద్ది పోచమ్మ ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భక్తుల సౌకర్యార్థం 100 గదుల కాంప్లెక్స్ నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కే తారక రామారావు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు కు దిశా నిర్దేశం చేశారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందేలా ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలన్నారు. పెండింగ్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా అదనపు కలెక్టర్ లు బి సత్య ప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్, ఆర్డీఓ మధు సూదన్, ఆలయ కార్యనిర్వణాధికారి కృష్ణ ప్రసాద్, జెడ్పిటిసి రవి, ఎంపీపీ బుర్ర వజ్రమ్మ, వైస్ ఎంపీపీ ఆర్ సి రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బ తిన్న రోడ్ల మరమ్మత్తులకు నిధులు కేటాయించాలి



ములుగు , ఆగష్టు 8: (నేటినిజం ప్రతినిధి): ఈ రోజు హైదరాబాద్ లోరవాణా, రోడ్లు ఉ భవనాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి గారిని మరియు గిరిజన,శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్ గారిని కలిసి ములుగు నియోజక వర్గం లోని పలు సమస్యలు మంత్రి గారి దృష్టికి తీసుకుపోయిన ములుగు ఎమ్మెల్యే సీతక్క గారుఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఇటీవలే కురిసిన భారీ వర్షాల మూలాన ములుగు నియోజక వర్గం లో అపార అస్తి నష్టం,ప్రాణ నష్టం వాటిల్లింది రోడ్లు వాగులు వంకలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురై అనేక గ్రామాలు నీట మునిగి ప్రజలు సర్వసం కోల్పోయి రోడ్డున పడ్డారు ముంపుకు గురైన ప్రజలు ఇంకా పునరావాస కేంద్రాల్లోనే ఉంటున్నారు ముంపుకు గురైన బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి అదే విధంగా లోతట్టు గ్రామాల ప్రజలకు ఇంటి స్థలం తో పాటు డబుల్ బెడ్ కట్టించి ఇవ్వాలి వరద ల్లో కొట్టుకు పోయి మరణించిన మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి అనేక రోడ్లు బ్రిడ్జి లు వరుద ల వలన కొట్టుకు పోవడం జరిగింది రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

గతం లో మంజూరైన ఆర్‌డబిపి. ఆర్, ఐటిడిఏ రోడ్లు కాంట్రాక్టర్ల నిర్లక్షం మూలాన పనులు ప్రారంభించ లేక పోవడం తో వర్ష కాలం కావడం సరైన రోడ్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు నిర్లక్షం గా వ్యవహరించిన కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి త్వరితగతిన పనులు ప్రారంభించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని సీతక్క గారు కోరారు

# జూరాల కుడి కాల్వకు నీటిని విడుదల చేయాలంటూ కలెక్టరేట్ ముట్టడి

మహబూబ్‌నగర్, ఆగష్టు 8:జోగులాంబ గద్వాల జిల్లా:జూరాల కుడి కాలువకు నీటిని విడుదల చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ను ముట్టడించడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు కలెక్టరేట్ లోకి వెళ్లేటప్పుడు పోలీసులు అడ్డుకున్నారు. సంపత్ కుమార్ మాట్లాడుతూ..ప్రభుత్వ నిర్లక్ష్యము, అధికారులు అసమర్ధవల్ల నిర్ణయాల వల్ల రైట్ మెయిన్ కెనాల్ పూర్తిగా ఎండిపోయిందని దాని కింద ఉన్న 21 గ్రామాలలో వేలాది ఎకరాలు ఎండిపోయాయని దీనికి కారణం ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు కాంట్రాక్టు కమిషన్లు కు కక్కృతి పడి కొత్తగా బ్రిడ్జి నిర్మాణం ఇప్పుడు చేయడం ఏమిటని నీళ్లు వదిలే సమయంలో బ్రిడ్జి కట్టడం ఏమిటని ప్రశ్నించారు.

# ప్రభుత్వ హయాంలో శరవేగంగా గ్రామాల అభివృద్ధి : మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడ్చల్, ఆగష్టు 8: పట్టాలను అభివృద్ధి చేసిన మాదిరిగానే పల్లెలు సైతం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్రకార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. కీసర మండలంలోని అంకిరెడ్డిపల్లి, కీసరదాయర, వన్నిగూడ, భోగారం, కీసర తదితర గ్రామాల్లో మంగళవారం పాదయాత్ర నిర్వహించి స్థానిక సమస్యలపై మాట్లాడారు.

పల్లెల్లో మౌలిక సదుపాయాలు గణనీయంగా పెరిగాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. రోడ్లు, ఇంటింటికి భగీరథ నీరు, వైకుంఠదామాల నిర్మాణం, హరితహారం ద్వారా చెట్ల పెంపకం తదితర సదుపాయాలను కల్పించిన ఘనత ప్రభుత్వానికే దక్కిందని కొనియాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కో గ్రామంలో కోట్లాది రూపాయలతో పనులు జరిగాయని అన్నారు.

పాఠశాలల అభివృద్ధి, వైద్యుల నియమకం, రవాణా వ్యవస్తను అందుబాటులోకి తీసుకురావడం, నిరంతర విద్యుత్, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ జె.సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బధిరుల డిగ్రీ కళాశాల ఏర్పాటుపై నివేదికను త్వరగా అందించాలి : చైర్మన్ వాసుదేవరెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 8: దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కె.వాసుదేవరెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు బధిరుల డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం ఖైరతాబాద్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేందర్ ఆధ్వర్యంలో నియమించిన పరిశీలన బృందం మంగళవారం చైర్మన్ వాసుదేవరెడ్డిని కలిసి చర్చించారు. కళాశాల ఏర్పాటు, దాని అవసరం తదితర అంశాలపై చర్చించారు.

ప్రభుత్వానికి వీలైనంత తొందరగా నివేదిక ను అందజేయాలని బృంధం సభ్యులను చైర్మన్ కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బధిర విద్యార్థులకు ప్రత్యేకంగా డిగ్రీ కళాశాల లేక పోవడంతో వారు ఉన్నత విద్య కు దూరం అవుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని సీఎం కేసీఆర్‌ను కలిసి విన్నవించానని వెల్లడించారు.

స్పందించిన సీఎం వెంటనే కళాశాల ఏర్పాటుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.

# వర్షాకాలంలో కేశ సంరక్షణ మృదువైన జుత్తు & చింపిరి నియంత్రణ కోసం అలోవెరా + కోకోనట్ ప్రయోజనాలు

**–డా. శిల్పా వోరా – చీఫ్ ఆర్‌డడి ఆఫీసర్, మారికో లిమిటెడ్**



హైదరాబాద్, ఆగష్టు 8:వర్షాలు మన జుట్టును చిట్లిపోయి, నిస్తేజంగా ఉండేలా చేస్తాయి. అయితే ప్రకృతి మనకు పుష్కలంగా పోషకాహార పదార్థాలను అందించింది; ఈ పదార్థాలలో కొన్ని, అవి కలిపి ఉన్నప్పుడు, మన జుట్టుకు అద్భుతాలు చేయగలవు. అటువంటి సమ్మేళనం కొబ్బరి, దాని పోషక లక్షణాలు, అలోవెరా, దాని తేమ ప్రయోజనాలు ఇలాంటివి. మారికో లిమిటెడ్ చీఫ్ ఆర్ అండ్ డి ఆఫీసర్, డా. శిల్పా వోరా – మీకు మృదువైన, పోషణనిచ్చే జుట్టును అందించి, చింపిరి నియంత్రణలో సహాయపడే ఒక అసాధారణ కలయిక గురించిన వివరాలను మీతో పంచుకుంటున్నారు. అలోవెరా శక్తి: ఔషధ, సౌందర్య ప్రయోజనాల కోసం కలబంద శతాబ్దాలుగా ఉపయోగించబడుతోంది. చర్మానికి అది అందించే ప్రయోజనాల గురించి చాలా మందికి తెలుసు, అయితే జుట్టు కోసం ఇది చేసే అద్భుతాల గురించి చాలామందికి తెలియదు. అలోవెరాను మీ తలపై అప్లై చేసినప్పుడు, అలోవెరా నెత్తిమీద చర్మం చుట్టూ ఒక రక్షిత పొరను ఏర్పరుస్తుంది. పర్యావరణ నష్టం నుండి తేమను కాపాడుతుంది, జుట్టు పొడవునా రాస్తే, ఇది ప్రతి కొనను మృదువుగా చేయడం ద్వారా అవి చిట్లిపోవడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది..నమ్మశక్యం కాని కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్: జుట్టుకు సంబంధించి అనేక ప్రయోజనాల కోసం విలువైన మరొక నమ్మశక్యం కాని, నమ్మదగిన పదార్థం కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్. మాడుపై రాసినప్పుడు కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ మాడులోపలికి చొచ్చుకెళ్లి మూలాలకు బాగా లోపలి నుంచి పోషకాలను అందిస్తుంది. కలబంద, కోకోనట్ బేస్డ్ హెయిర్ ఆయిల్ కలిపినప్పుడు, ఇది డైనమిక్ ద్వయం అవుతుంది.

ఇది చింపిరిని తగ్గించడానికి శక్తివంతమైన శిరోజ సంరక్షణ పరిష్కారాన్ని అందిస్తుంది. మీకు దినుసుల మిశ్రమాన్ని తయారు చేయడం ఇబ్బందికరంగా అనిపిస్తే, మీరు అలోవెరాతో సుసంపన్నమైన విశ్వసనీయమైన కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ బ్రాండ్‌ను ఎంచుకోవచ్చు. పారాచూట్ అడ్వాన్స్‌డ్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కోకోనట్ బేస్డ్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరాతో సమృద్ధిగా ఉండే పోషకమైన హెయిర్ ఆయిల్. ఇది చింపిరిని ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. మృదువైన, పోషకమైన జుట్టును అందిస్తుంది. ఈ హెయిర్ ఆయిల్ తేలికైనది, జిగటగా ఉండదు. ఇది వర్షాకాలంలో మీ రోజువారీ జుట్టు సంరక్షణ దినచర్యకు ఒక కచ్చితమైన అదనపు జోడీగా ఉంటుంది. నాణెం పరిమాణంలో కూడా ఈ హెయిర్ ఆయిల్ ను మీ జుట్టుకు అదనపు పోషణ, మృదుత్వాన్ని అందించడానికి ఉపయోగించవచ్చు, అదే సమయంలో ఇది చింపిరిని దూరంగా ఉంచుతుంది.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: AT BHONGIR**
**O.S.NO 196 OF 2023**

Between;
1. Smt R. Susheela
W/o. Late Rai Vittal Alias Ragi Vittal, Aged 61 years, Occ: Housewife,
2. Smt. A. Rajitha Alias R. Rajitha,
W/o. Mr.A. Girish
D/o. Late Rai Vittal Alias Ragi Vittal, Aged about 45 years
Occ: Pvt. Employee
3. Mr. Ragi Ramesh, S/o. Late Rai Vittal Alias Ragi Vittal, Aged about 43 years
Occ: Pvt. Employee
4. Mr. Ragi Sunil, S.o. Late Rai Vittal Alias Ragi Vittal, Aged about 39 years,
Occ: Pvt. Employee.
All are permanent resident of H.No.3-5-299, Vittalwadi, Narayanaguda, Hyderabad- 500 029
..PLAINTIFFS

AND

1. Tahsildar,
Bhongir Mandal
YADAGIRI BHONGIR DIST-508 116.
2.Tahsildar
Bhoodan Pochampally mandal
YADAGIRI BHONGIR DIST-508 284.
3. All Concerned
..DEFENDANTS

Notice To:
ALL CONCERNED

Whereas the above named plaintiffs filed the suit for declaration of ownership/legal heirs being the legal heirs of Late Sri Rai Vittal Alias Ragi Vittal in respect of deceased properties i.e. bearing plot No.1367, in Survey No.279, Admeasuing 400 sq,. yards situated at Anantharam Village, Bhongir Mandal, and open Plot bearing No. 19 & 20 in Survey No. 73 ఇ/1, admeasuring 293 square yards, sitated at :Sai Datta Enclave" Hyderpur village, Bhoodan Pochampally Mandal, Yadadri Bhongir district. If any person/ persons got any objection for issuance of legal heir certificate, they should attend personally or through their pleader on **18-09-2023** at 10.30 A.M. before the Hon'ble Principal Junior civil Judge: at Bhongir

**P. SURESH KUMAR**
Advocate
Counsel for Plaintiffs
#Amberpet, HYDERABAD
MOBILE: 9398647754

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.